ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 109
ఆదివారం 20 అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## న్యూజిలాండ్ లక్ష్యం 107

సర్ఫరాజ్ భారీ శతకం
పంత్ సెంచరీ మిస్
భారత్ రెండో ఇన్నింగ్స్ 462



# రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడకండి

## నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న విపక్షాలు



- వారి హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదు
- ఇప్పుడేమో ఆందోళనతో అడ్డం పడుతున్నారు
- గ్రూప్-1 పరీక్షలు యధాతథంగా సాగతాయి
- మీకు ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం
- సిఎం రేవంత్ రెడ్డి మరోమారు స్పష్టీకరణ

**బీఆర్ఎస్ అధికారంలో ఉన్న 10 ఏళ్లపాటు ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసిందని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఇప్పుడేమో పోటీ పరీక్షలను వాయిదా వేయాలని అంటోందని అన్నారు. పోలీసు డ్యూటీ మీట్ ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.**

హైదరాబాద్ ( రోమింగ్ న్యూస్ ) : గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఈ నెల 21 నుంచి యథాతథంగా జరుగుతాయని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'పరీక్షలకు సిద్ధం కండి. 95శాతం మంది అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకున్నారు. మరో 5శాతం మంది డౌన్లోడ్ చేసుకోండి. ప్రతిపక్షాల మాయమాటలను నమ్మకండి. వారు చేయరు..ఇప్పుడున్న ప్రభుత్వం చేయకుండా చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. మేం వచ్చాకే వేల ఉద్యోగాలు కల్పిస్తున్నాం' రేవంత్ పేర్కొన్నారు. 'తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశాం. పదేళ్లుగా వాయిదాలు పడుతున్న అన్ని ఉద్యోగాలను భర్తీ చేశాం. 15 వేల మంది పోలీస్ సిబ్బందిని

మిగతా 2 లో



## మూసీ పేరుతో ప్రజాధనం లూటీ

- మురకినీటి యంత్రాలను ఉపయోగించడం మేలు
- ఇప్పటికే ఏర్పాటుచేసిన వాటిని ఉపయోగించాలి
- నాగోలు శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన కెటిఆర్

హైదరాబాద్ ( రోమింగ్ న్యూస్ ) : మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ( విమర్శించారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 5 లో



02

## మరోమారు రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

- ఆందోళనకు బండి సంజయ్ తదితరుల మద్దతు
- చలో సెక్రెటరియట్‌ను అడ్డుకున్న పోలీసులు
- బండి సంజయ్ అరెస్ట.. బిజెపి ఆఫీస్‌కు తరలింపు



## కేటీఆర్, హరీష్‌లకు బుద్ధి ఉందా?

- కేటీఆర్, హరీష్‌లు బుద్ధి ఉంటే మాట్లాడుతున్నారా?
- లక్షల కోట్లు దోపిడీ చేసి రోడ్ల మీద పడుతారా
- అనేక పథకాల పేరుతో దోచుకుని నీతులు చెబుతారా
- మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

02



## మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా రైతుభరోసా

- వచ్చే సీజన్ నుంచి పంటబీమా పథకలం అమలు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

05

## త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబాలది

- దోపిడీ చేసిన చరిత్ర కేసీఆర్ కుటుటంబానిది
- హైడ్రా ఆక్రమణదారుల్లో అంకుశంలా పనిచేస్తోంది
- రాజీవ్ సద్భావనా యాత్రలో సీఎం రేవంత్ నిప్పులు



02

# బీఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం



## హిందూ సంఘాల ఆందోళనతో ఉద్రిక్తత

**ముత్యాలమ్మ ఆలయ ధ్వంసంపై ఆగ్రహం**

సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయాన్ని ధ్వంసం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన నిరసనలు ఉద్రిక్తతకు దారి తీశాయి.

02



## కేటీఆర్.. ఎక్కువగా అరవకు

- ఫోన్ ట్యాపింగ్‌లో మ్యా ఫిక్సింగా నిజామా కాదా?
- గట్టిగా హెచ్చరించిన బండి సంజయ్

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి పదవి, సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలకు కేటీఆర్ ట్వీట్ చేయడంపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.**

హైదరాబాద్ ( రోమింగ్ న్యూస్ ) : రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్‌పై కేంద్ర మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. ' కేటీఆర్ అరవకు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నువ్వు, మీ నాన్న కేసీఆర్

మిగతా 2 లో




## జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఉపసంఘం చర్చ

- వాటర్ బాటిళ్లు, నోట్‌బుక్స్‌పై జివిస్టీ తగ్గింపునకు సుముఖం
- సీనియర్ సిటీజన్ల బీమా పాలసీలపై జివిస్టీ మినహాయింపుపై చర్చ

న్యూఢిల్లీ ( రోమింగ్ న్యూస్ ) : జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం కొన్ని వస్తువులపై జీఎస్టీ తగ్గించాలని నిర్ణయించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ వాటర్ బాటిల్, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్‌బుక్స్ వంటి వస్తువులు ఈ జాబితాలో

మిగతా 2 లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
20 అక్టోబర్
2024





# బీఆర్ఎస్ దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి



దోషులు. ఎందుకు మిమల్ని సీఎం రేవంత్ రెడ్డి అరెస్టు చేయడం లేదు. తండ్రికొడుకులు ఇద్దరూ ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంది నిజం కాదా?. రేవంత్ రెడ్డి.. నీకు దమ్మూంటే ఫోన్ ట్యాపింగ్ కేసు సీబీఐకి అప్పగించాలి. మేము కూడా కేంద్రం తరుఫున సీబీఐని రిక్వెస్ట్ చేస్తాం. అప్పుడు బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని బయటపడుతుంది. హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు కాంగ్రెస్ ఖర్చు చేసిన డబ్బు బీఆర్ఎస్ పార్టీ ఇచ్చినదే. కేటీఆర్ అహంకారమే ఆ పార్టీని ఈ దుస్థితికి తెచ్చింది. నీ అహంకారపూరిత మాటల వల్లే మీ పార్టీ గత ఎన్నికల్లో ఓడిపోయింది. ఇప్పుడు మళ్లీ అదే రకంగా మాట్లాడుతున్నావు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటి కానే కాదు. దోస్తులమైతే ఫోన్లలో మాట్లాడుకుంటాం. మీడియాకు స్టేట్మెంట్లు ఇవ్వం. అసలు దోస్తానా కేసీఆర్, కాంగ్రెస్ కే ఉంది అంటూ వ్యాఖ్యానించారు.

హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి డబ్బు సహాయం చేసింది కేసీఆరే. డబ్బు సంచులతో ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలకు ఇచ్చింది వాస్తవం కాదా?. మీ రెండు పార్టీల మధ్య స్నేహ సంబంధాలు లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు ఎందుకు ముందుకు సాగడం లేదు. ఈ కేసులో కేసీఆర్ ఆదేశాల మేరకే అధికారులు ట్యాపింగ్ చేసినట్లు క్లియర్‌గా రిపోర్టు ఉంది. ఈ రిపోర్టు ప్రకారం కనీసం ఆయనకు 41సీఆర్పీసీ నోటీసూ ఎందుకు ఇవ్వడం లేదు. దీన్ని బట్టి అర్థమవుతుంది బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని. మీ మధ్యలో స్నేహం లేకపోతే కేసును సీబీఐకి అప్పగించండి. సీబీఐ ద్వారా విచారణ జరిపితే అన్ని విషయాలు బయటకు వస్తాయి' అన్నారు.

# హిందూ సంఘాల ఆందోళనతో ఉద్రిక్తత



హైదరాబాద్,అక్టోబర్ 19 : సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ ఆలయాన్ని ధ్వంసం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన నిరసనలు ఉద్రిక్తతకు దారి తీశాయి. హిందూ సంఘాల కార్యకర్తలు పదుల సంఖ్యలో ఆలయ పరిసరాల్లోకి చేరుకుని నిరసనలు తెలిపారు. ఆలయం వెనుక ఉన్న మసీదు వైపు హిందూ సంఘాలు కదులుతుండగా.. మత ఘర్షణలు చెలరేగే ప్రమాదం ఉందనే భయాల నడుమ పోలీసులు లాఠీలు ఝుళిపించారు. 1.తూణలాఠీ ఛార్జ్ తో ఆందోళన మరింతగా పెరిగింది. పదుల సంఖ్యలో హిందూ కార్యకర్తలు గాయపడ్డారు. పోలీసుల తీరును నిరసిస్తూ హిందూ ధార్మిక సంఘాల నేతలు భారీగా ఆలయ పరిసరాలకు చేరుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు ఆందోళనకారులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. హిందూ సంఘాల కార్యకర్తలు, పోలీసుల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. ర్యాలీని అడ్డుకున్న పోలీసులపైకి కార్యకర్తలు చెప్పులు, కుర్చీలు, వాటర్ ప్యాకెట్లు విసిరారు. పోలీసులు దొరికిన వారిని దొరికినట్లు చితకబాదారు. తమను అడ్డుకుంటున్న పోలీసులపైకి కొందరు చెప్పులు విసురుతున్నారు. లాఠీ ఛార్జ్‌లో పలువురి తలలకు తీవ్రంగా గాయాలయ్యాయి. లాఠీ ఛార్జ్‌లో ఎడమ చెయ్యి విరిగి దుర్గ అనే యువకుడు కుప్పకూలాడు. విషయం తెలుసుకున్న డీసీపీ రశ్మీ పెరుమాల్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న హిందూ కార్యకర్తలకు నచ్చజెబుతున్నారు. పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా నేతలు, కార్యకర్తలు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తున్నారు. మరోవైపు మతఘర్షణలు చెలరేగకుండా సికింద్రాబాద్ పాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేసినట్లు సమాచారం.

# కేటీఆర్, హరీష్‌లకు బుద్ధి ఉందా?

హైదరాబాద్,అక్టోబర్ 19 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... కాళేశ్వరం, మిషన్ కాకతీయ, భగీరథ ఇంకా ఏవో పేర్లు చెప్పి 7 లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. 'మాకు పదేళ్ల కింద 25 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే సమస్య పరిష్కారం అయ్యేది? వాడు తలకాయ ఉండి మాట్లాడుతున్నారా. వంద అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చారు. అరె పిచ్చి కేటీఆర్.. చేసేదే చెప్పాము. మీలాగా అమలు కానీ హామీలు ఇవ్వలేదు. ఎంత కష్టం అయినా నెల మొదటి రోజే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. కేటీఆర్, హరీష్‌కు ఏం పుట్టింది మీకు రాజకీయాలు వస్తాయా.. అసెంబ్లీ, పార్లమెంట్ లో ఓడిపోయిన బీఆర్ఎస్ వాళ్ళ వేరే దేశానికి వెళ్లి బ్రతుకుతారు అనుకున్నా.. కానీ సిగ్గు లేకుండా రోడ్ల మీద తిరుగుతున్నారు' అంటూ ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. నల్గొండలో అనారోగ్యం బారిన పడిన వారు చాలా మంది ఉన్నారని.. ఎన్నో వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎస్టీపీలతో సమస్య

పరిష్కారం కాదని.. స్వచ్ఛమైన నీరు ఇవ్వాలని మంత్రి తెలిపారు. ఫ్లోరైడ్ కు శాశ్వత పరిష్కారం ఎస్ఎల్‌బీసీ అని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ, మూసీ శుద్ధీకరణ విషయంలో ముఖ్యమంత్రిని అభినందుస్తున్నట్లు తెలిపారు. ఒక వైపు ఎలోరైడ్, మరోవైపు కోటిన్నర మంది వాడిన నీరు నల్గొండలో పారుతోందన్నారు. గత ప్రభుత్వం ఎస్ఎల్‌బీసీలో 5 వేల కోట్లు దోచుకుతిన్నారని మండిపడ్డారు. కేసీఆర్ కొడుకు అంటే గుర్తు పడతారు కానీ.. కేటీఆర్ అంటే ఎవరూ గుర్తు పట్టరంటూ వ్యాఖ్యలు చేశారు. అధికారం కోల్పోయినా అహం తగ్గలేదన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలు తిరిగి వేల కోట్లు సంపాదించి ఎక్కడ పెట్టుకోవాలో తెలియని డబ్బులు సంపాదించారంటూ మండిపడ్డారు. కేటీఆర్.. నల్గొండ మంత్రులు రెచ్చగొడితే రెచ్చి పోరని, స్వతహాగా పౌరుషం ఉన్న వ్యక్తులమని స్పష్టం చేశారు. అసలు కేటీఆర్, హరీష్ రావులు నాయకులే కాదని అన్నారు. అన్నింటిలో భాగస్వామ్యాలు ఉన్నాయని.. నారాయణ సంస్థల్లో హరీష్‌కు వాటా ఉందని తెలిపారు. కిషన్ రెడ్డికి ఏమీ తెలియదని.. ఆయన గురించి మాట్లాడం వేస్ట్ అంటూ కామెంట్స్ చేశారు. ఆయన రాజకీయ నాయకుడు కాదన్నారు. కేటీఆర్, హరీష్ దొంగలని... అందుకే వాళ్ళ విషయాలు అందరికీ తెలియాలని మాట్లాడుతున్నానన్నారు. అమెరికా వెళ్లి ప్రభాకర్ రావును కలిసి కాళ్ళు పట్టుకుని మరీ ఇండియాకు రావొద్దని బ్రతిమిలాడినట్లు తెలిపారు. కేటీఆర్, హరీష్ రావులకు నల్గొండ వాళ్లంటే ఎందుకు అంత కోపమని ప్రశ్నించారు. 'విషం పెట్టి చంపండి, లేదంటే మేమే చచ్చి పోతాం' అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, హరీష్ మూసీ ప్రజలను రెచ్చ గొడుతున్నారుని.. వాళ్ళ ఇంటి వద్ద ఎక్కడపడితే అక్కడ శాంతియుత పద్ధతిలో నిరసన చెబుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

# రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడకండి

మొదటి పేజీ తరువాయి

కొత్తగా నియమించాం.1,637 ఇంజినీరింగ్ పోస్టులు, 65 రోజుల్లోనే 11,067 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేశాం. నిరుద్యోగుల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయంగా లబ్ది పొందాలని కొందరు చూస్తున్నారని, వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. 564 గ్రూప్ వన్ పోస్టుల నియామకాల కోసం మెయిన్స్ పరీక్షను సోమవారం నిర్వహించబోతున్నం. ప్రతిపక్షాల ఉద్యోగాలు పోయాయి. వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి. గతంలో ఉన్న జీఓ 55 రద్దుచేసి గ్రూప్ వన్ నోటిఫికేషన్ ఇచ్చాం. అదే సమయంలోనే జీఓ 29 తెచ్చాం. ఈ జీవో ద్వారా రిజర్వేషన్ల ఖాళీల భర్తీ విషయంలో ఒక పోస్టు ఖాళీగా ఉన్న 1:50 పిలవాలని నిర్ణయించాం. 31 వేల మందికి పైగా మెయిన్స్‌కు అర్హత సాధించారు. ఇప్పుడు 1:100 లెక్కన పిలవాలి అని ఆందోళన చేస్తున్నారు. నోటిఫికేషన్‌లో ఇచ్చిన నిబంధనలను మధ్యలో మారిస్తే కోర్టులు ఊరుకుంటాయా అని ప్రశ్నించారు. నోటిఫికేషన్ ఇచ్చే సమయంలోనే 1:100 కోరుకుని ఉంటే మీ ఆలోచనకు తగ్గట్టే ఇచ్చేవాళ్లం అన్నారు. నోటిఫికేషన్లు రద్దయి, యువత రోడ్డుమీద పడితే ఆలోచించే వారిని దూరం పెట్టాలని అన్నారు. రిజర్వేషన్ ప్రకారమే సెలెక్ట్ చేస్తే వేలమంది ఎస్సీ, ఎస్టీలకు అవకాశం వచ్చింది. రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేస్తుంటే కొంతమంది గందరగోళం సృష్టిస్తూ ఉన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు కనీసం మీకు అపాయింట్మెంట్ అయినా ఇచ్చారా..? ప్రజా యుద్ధనౌక గద్దర్ సమస్యలు చెప్పుకోవడానికి వెళ్తే నాలుగు గంటలపాటు ఎండలో నిల్చోబెట్టిన నీచమైన చరిత్ర వాళ్లది. గ్రూప్ 1 హాల్ టికెట్లు 95 శాతం మంది తీసుకున్నారు.. ఇంకా తీసుకొని వారు హాల్ టికెట్లు తీసుకొని పరీక్షకు సన్నద్ధంకండని సిఎం సూచించారు. న్యాయస్థానాలు కూడా ప్రభుత్వం నిర్వహిస్తున్న పరీక్షల విధానాన్ని సమర్థించాయి. మీ భావోద్వేగాలతో బీఆర్ఎస్ ఆడుకుంటోంది. వారి ఉచ్చులో పడకండి. ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించడానికి సిద్ధంగా ఉంది. అన్నగా నేను పరీక్షలు నిర్వహిస్తుంటే, వద్దు అని ఆందోళన చేస్తున్నారు ఆలోచించండి. మీకు అవకాశాలు ఇవ్వడం కోసమే పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఆందోళనలను విరమించి అపోహలకు దూరం కండి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్నప్పుడు ఉదారంగా వ్యవహరించండి. నిరుద్యోగులపై కేసులు పెట్టాల్సిన అవసరం లేదు.. పొరపాటున కేసులు పెడితే ఉద్యోగాలు సాధించడంలో ప్రతిబంధకంగా మారుతాయి. నిరుద్యోగులు ఆందోళన చేస్తున్న క్రమంలో కేసులు పెట్టవద్దని పోలీసులను ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ పేర్కొన్నారు.




## త్యాగాల చరిత్ర గాంధీ కుటుంబాలది

### దోపిడీ చేసిన చరిత్ర కేసీఆర్ కుటుటంబానిది

### హైడ్రా ఆక్రమణదారుల్లో అంకుశంలా పనిచేస్తోంది

### రాజీవ్ సద్భావనా యాత్రలో సీఎం రేవంత్ నిప్పులు

హైదరాబాద్,అక్టోబర్ 19 : తెలంగాణను దోపిడీ చేసిన చరిత్రి కేసీఆర్ కుటుంబానిది కాగా, దేశం కోసం తమ ప్రాణాలు సైతం అర్పించిన ఘనత గాంధీ కుటుంబానిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలు సైతం అర్పించారని.. అదే విధంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి పదవిని సైతం త్యాగం చేశారని రేవంత్ పేర్కొన్నారు. చార్మినార్ వద్ద ఏర్పాటు చేసిన ం ాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక దినోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ మంత్రి గీతారెడ్డికి రాజీవ్ గాంధీ సద్భావనా అవార్డును సీఎం రేవంత్ రెడ్డి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ సమగ్రత కోసం రాజీవ్ గాంధీ 34 ఏళ్ల క్రితం సద్భావన యాత్ర చేపట్టారు. ప్రతి ఏడాది అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ వస్తున్నాం. సుదీర్ఘ కాలం ప్రజలకు సేవలు అందించిన మాజీ మంత్రి గీతా రెడ్డిని సద్భావన అవార్డుకు ఎంపిక చేసినందుకు సంతోషంగా ఉంది. రాజకీయాల్లో ఉంటే పదవుల కోసం పాకులాడే వారిని చూశా కానీ

గత ఎన్నికల్లో ఏమీ ఆశించకపోగా, పోటీ చేయని గొప్ప వ్యక్తి గీతారెడ్డి' అని పేర్కొన్నారు. గాంధీ కుటుంబం తీసుకున్న నిర్ణయాలతోనే దేశంలో పేదలకు మేలు జరిగింది. పేదలకు మేలు జరిగేది గాంధీకుటుంబంతో మాత్రమే. మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని అందరికీ తెలుసు. సోనియా, రాహుల్ గాంధీ ప్రధాని పదవులను త్యాగం చేశారు. గాంధీ కుటుంబానికి, దోపిడీ చరిత్ర ఉన్న వారికి ఏమైనా పోలిక ఉందా? అని ప్రశ్నించారు. ఆక్రమణలకు పాల్పడ్డ బడా బాబుల పట్ల భూతం హైడ్రా అని రేవంత్ రెడ్డి అన్నారు. నాళాలు, చెరువులను, ప్రభుత్వ భూములను, ఆక్రమించుకుని పెద్ద పెద్ద బిల్డింగులు, ఫాం హౌస్‌లు కట్టిన వారిపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమాలకు పాల్పడిన మదపుటేనుగులను అణచడానికి హైడ్రా అంకుశంలా పనిచేస్తుంద న్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా హైడ్రాను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ బిజినెస్ ను సైతం దెబ్బ తీయాలని కుట్ర జరగుతోందన్నారు.

అక్రమ నిర్మాణాలను అడ్డుకుని హైడ్రా వారిపై చర్యలు తీసుకుంటుంటే బిల్లా రంగాలు వచ్చి బుల్డోజర్లకు అడ్డ పడతామంటున్నారు. మూసీ వద్దకు కాదు, జన్వాడ ఫామ్ హౌస్ కు పోదాం. గుల్మాపూర్ నాలాను ఆక్రమించుకుని కేటీఆర్ ఫామ్ హౌస్ కట్టలేదా? అని రేవంత్ ప్రశ్నించారు. ఫామ్ హౌస్ కు బుల్డోజర్ వస్తుందనే బీఆర్ఎస్ నేతలు డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. హరీశ్.. నీలాంటి వాళ్లు కాదు.. ఫామ్ హౌస్ లో పడుకున్న వాళ్లను రమ్మను, నేను కూడా వస్తా.. నీది ఒక స్థాయేనా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవనం వేరు, హైడ్రా వేరు. మూసీలో ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. ట్రాఫిక్ సమస్య, నాళాల పునరుద్ధరణకు అడ్డుకట్ట వేయడానికే హైడ్రా పనిచేస్తోంది. మీరు చెప్పినట్టు అక్కడికి ఇక్కడికి కాదు, ఫామ్ హౌస్ కు రమ్మని సవాల్ చేశారా? అని ప్రశ్నించారు. వాళ్ల ఫామ్ హౌస్ ల వద్దకు ఎప్పుడు రావాలో అది కూడా హరీష్ రావు చెప్పాలన్నారు. హరీశ్ రావు, కేటీఆర్ ఫామ్ హౌస్ లకు సంబంధించి అఖిలపక్షం పిలిచి, నిజ నిర్ధారణ కమిటీతో నిజాలు ఏంటో తేల్చేద్దామని పిలుపునిచ్చారు.

# మరోమారు రోడ్డెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

హైదరాబాద్,అక్టోబర్ 19 : గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనతో అశోక్‌నగర్‌లో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు శనివారం ఆందోళనలకు పిలుపునిచ్చారు. వీరి నిరసనకు కేంద్రమంత్రి బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ నిరసనకు దిగారు. ఈ క్రమంలో ఛలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆందోళన కాస్త తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది.ఎట్టిపరిస్థితుల్లోనూ సెక్రటేరియట్‌కు వెళ్లి తీరతామని బండి సంజయ్ స్పష్టం చేశారు. దీంతో పెద్ద ఎత్తున పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు బండి సంజయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. అశోక్‌నగర్ నుంచి ఛలో సెక్రటేరియట్‌కు బయలుదేరిన బండి సంజయ్‌ను తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు. ఈ ఘటనపై బండి సంజయ్ మండిపడ్డారు.

మరోవైపు ఆందోళన చేస్తున్న గ్రూప్ వన్ అభ్యర్థులను డీజీపీ జితేందర్ హెచ్చరించారు. గ్రూప్ 1 పరీక్షల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్ల మీదికి వచ్చి సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే ఊరుకోమని స్పష్టం చేశారు. శాంతిభద్రతలను రక్షించాలనే శుక్రవారం ఆందోళనను అరికట్టామని అన్నారు. సమస్య పరిష్కారానికి సుప్రీం కోర్టు కు వెళ్ళాలి కానీ రోడ్ల మీద ఆందోళన చేస్తే ఊరుకోమంటూ డీజీపీ జితేందర్ వార్నింగ్ ఇచ్చారు. కాగా.. గ్రూప్ వన్ మెయి-న్స్‌కు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈనెల 21 నుంచి 27 వరకు గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరుగనున్నాయి. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. మరోవైపు గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తుది కీలో తప్పులు ఉన్నాయని, అందువల్ల ఆ పరీక్షను రద్దు చేసి మెయిన్స్ పరీక్ష నిర్వహించకుండా అడ్డుకోవాలని కోరుతూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీలు దాఖలైన విషయం తెలిసిందే. ÷నైల్ కీలో తప్పులు ఉండటంతోపాటు వివిధ కారణాలతో ప్రాథమిక పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సింగిల్ జడ్జి ధర్మాసనం కొట్టేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన అప్పీల్ పిటిషన్లను హైకోర్టు



డివిజన్ బెంచ్ కొట్టివేసింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ సమర్థించింది. చివరి నిమిషంలో పరీక్ష రద్దు సాధ్యం కాదని హైకోర్టు స్పష్టం చేసింది. పరీక్షలు వాయిదా వేయాలని ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో గ్రూప్ 1 పరీక్షలకు అడ్డంకులు తొలిపోయిన్లటైంది.

# జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణపై ఉపసంఘం చర్చ

మొదటి పేజీ తరువాయి

ఉన్నాయి. అదే సమయంలో ఖరీదైన షూస్, చేతి వాచీలపై పన్ను పెంచాలని ప్రతిపాదించనుంది. బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ ఉప సంఘం భేటీలో దీనిపై చర్చ జరిగింది. దీనివల్ల రూ.22వేల కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరనుంది. ప్రస్తుతం 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ బాటిల్‌పై 18 శాతం జీఎస్టీని వసూలు చేస్తున్నారు. దీన్ని 5 శాతానికి తగ్గించాలని మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించింది. అలాగే రూ.10 వేల్లోపు ధర కలిగిన సైకిళ్లపై 12 శాతం 5 శాతానికి తగ్గించేందుకు ఈ సమావేశంలో నిర్ణయించారు. నోట్ బుక్స్‌పైనా జీఎస్టీని 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. ఈ నిర్ణయాలను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే ఆ మేర ఊరట కలగనుంది.అలాగే, రూ.15 వేలు కంటే అధిక విలువ కలిగిన షూస్, రూ.25వేల కంటే ఎక్కువ ధర ఉన్న చేతి వాచ్‌లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంచాలని ఉప సంఘం ప్రతిపాదించింది. మొత్తం ఈ భేటీలో 100 వస్తువులకు సంబంధించి జీఎస్టీ రేట్లను చర్చించారు. 12 శాతం పన్ను పరిధిలో ఉన్న చాలా వస్తువులపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలని ప్రతిపాదించారు. దీంతో పాటు 18 శాతం శ్లాబులో ఉన్న హెయిర్ డ్రైయర్లు, హెయిర్ కర్లర్లు, బ్యూటీ, మేకప్ సామగ్రిపై ఉన్న జీఎస్టీని మళ్లీ 28 శాతం శ్లాబులోకి చేర్చాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. ప్రస్తుతం జీఎస్టీలో 5, 12, 18, 28 శాతం చొప్పున నాలుగు పన్ను శ్లాబులు ఉన్నాయి. అవసరమైన వస్తువులను తక్కువ శ్లాబులో, లగ్జరీ వస్తువులను ఎక్కువ శ్లాబులో ఉన్నాయి. కొన్ని వస్తువులకు 28 శాతం జీఎస్టీతో పాటు అదనంగా సెస్సు కూడా విధిస్తున్నారు. వివిధ రకాల వస్తువులపై విధిస్తున్న సగటు జీఎస్టీ రేటు 15.3 శాతం దిగువకు చేరిన వేళ.. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరించాలని నిర్ణయించారు. ఇదిలావుంటే పూర్తి స్థాయిలో బీమా కవరేజీ అందించే టర్మ్ పాలసీలతో పాటు, సీనియర్ సిటిజన్ల కోసం తీసుకునే ఆరోగ్య బీమా పాలసీలకు వస్తు, సేవల పన్ను నుంచి ఊరట లభించే అవకాశం ఉంది. సాధారణ పౌరులకు నిర్దేశిత పరిమితి వరకు మినహాయింపు ఇచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఆరోగ్య, సాధారణ బీమా ప్రీమియంలపై జీఎస్టీ విధించే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం శనివారం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా టర్మ్, ఆరోగ్య బీమా పాలసీలను మినహాయించాలన్న చర్చ జరిగింది. దీనిపై జీఎస్టీ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. టర్మ్ ఇన్సూరెన్స్‌తో పాటు రూ.5 లక్షల వరకు తీసుకునే ఆరోగ్య బీమాపై జీఎస్టీ నుంచి మినహాయించాలని సమావేశంలో నిర్ణయించారు. రూ.5 లక్షల కవరేజీ దాటితే 18 శాతం జీఎస్టీ విధించనున్నారు. సీనియర్ సిటిజన్లకు మాత్రం కవరేజీతో సంబంధం లేకుండా.. జీఎస్టీ నుంచి మినహాయించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ విషయంలో మంత్రివర్గ సహచరుల నుంచి ఏకాభిప్రాయం వ్యక్తమైందని బిహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌధరి తెలిపారు. బీమా ప్రీమియంలపై జీఎస్టీ తొలగించాలన్న డిమాండ్ల వేళ గత నెల జీఎస్టీ కౌన్సిల్ సమావేశమైంది. ఈ అంశంపై మరింత లోతుగా చర్చించేందుకు 13 మంది సభ్యులతో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేశారు. సామ్రాట్ చౌదరిని కన్వీనర్‌గా నియమించారు. ఇందులో ఏపీ, తెలంగాణతో పాటు ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, కేరళ, గుజరాత్ తదితర రాష్ట్రాల మంత్రులు సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ ఈ నెలాఖరుకు కౌన్సిల్‌కు నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.



# విద్యా ప్రమాణాల ఊ మెరుగు కోసం ఈఆర్టీడీసీ

**ఎడ్యుకేషన్ రీసెర్చ్, ట్రైనింగ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుతో శిక్షణలు మరింత మెరుగు**

**బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల తరపున ఈఆర్టిడిసి కోసం**

**సీఎం అడ్వైజర్ నరేందర్ రెడ్డికి వినతి**

**ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి: రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్**

**35 లక్షల మంది స్టూడెంట్స్ కు మేలు: సెక్రటరీ రమేష్ రావు**



హైదరాబాద్, ( రోమింగ్ న్యూస్ ): తెలంగాణ రాష్ట్రంలోని 10,500 గుర్తింపు పొందిన బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలల తరపున విద్య అందిస్తున్న తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వహణ సంఘం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారి సలహాదారు వేము నరేంద్ర రెడ్డి ద్వారా వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రంలోని పాఠశాలల్లో సుమారు 35 లక్షల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుండగా, సుమారు 3 లక్షల మంది ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఈ పాఠశాలల్లో పనిచేస్తున్నారని చెప్పారు. బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వానికి సుమారు 50% విద్యా బడ్జెట్‌ను ఆదా చేస్తున్నాయని ట్రస్మా నేతలు గుర్తుచేసారు. ట్రస్మా ఈ సందర్భంలో ప్రభుత్వానికి ప్రధానంగా "ఎడ్యుకేషన్ రీసెర్చ్, ట్రైనింగ్ %డ% డెవలప్మెంట్ సెంటర్" ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయనకు వివరించారు. ఈ కేంద్రం ద్వారా ఉపాధ్యాయులకు మరియు పాఠశాల నాయకులకు నిరంతర ప్రొఫెషనల్ అభివృద్ధి కార్యక్రమాలు, శిక్షణలు, మరియు వర్క్‌షాప్‌లు అందించబడతాయని రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూదన్ పేర్కొన్నారు.

కేంద్రం నూతన విద్యా ఆవిష్కరణలు, ధోరణులు, మరియు తాజా అప్‌డేట్లను నేర్పించడానికి ఉపయోగపడుతుందనీ కేంద్రం కోసం 5 ఎకరాల భూమిని ట్రస్మా కు కేటాయించాల్సిందిగా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



రాష్ట్ర ప్రభుత్వం ట్రస్మా కు అధికారిక గుర్తింపు ఇవ్వాలని కోరుతూ, ఈ సంఘం తమ అనుభవాలను మరియు నైపుణ్యాలను ఉపయోగించి విద్యా విధాన రూపకల్పనలో మరియు సంస్కరణల్లో సహకారం అందించగలదని వారు వివరించారు. సమాజ ఆర్థిక పరిస్థితులు మరియు భవిష్యత్ విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ట్రస్మా తోడ్పాటును అందించగలదని వారు అభ్యర్థించారు. బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు సామాన్య మరియు మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యను అందిస్తోన్నందున, ఈ పాఠశాలలను ఇతర విద్యా సంస్థల నుండి వేరుగా గుర్తించాలని ట్రస్మా అభ్యర్థించింది. వీటి ద్వారా విద్యార్థులకు సాంకేతిక మరియు నైపుణ్యాభివృద్ధి జరుగుతోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు సాదుల మధుసూదన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. రమేశ్ రావు, రాష్ట్ర సలహాదారు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ పల్లె వినయ్ కుమార్, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణ, మరియు ట్రస్మా నాయకులు పాల్గొన్నారు.



# మంగళ, శనివారాల్లో నిర్ణీత వేళల్లో గుట్ట మండల భక్తులకు ఉచిత దర్శనాలు

## సంప్రదాయ దుస్తులు... ఆధార్ కార్డు తప్పనిసరి..!!

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని మంగళ, శనివారాల్లో నిర్ణీత వేళల్లో యాదగిరిగుట్ట మండలంలోని వారంతా ఉచితంగా దర్శనం చేసుకోవడానికి అవకాశం ఇస్తూ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఏ. భాస్కరరావు శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటివరకు యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన భక్తులకు పరిమితమైన ఉచిత దర్శనాలు ఇకముందు మండలంలోని ప్రజలందరికీ వర్తించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ప్రతి మంగళవారం ఉదయం 8:15 నుండి 9-00 గంటల వరకు ఆధార్ కార్డు ధృవీకరణ ప్రకారం సాంప్రదాయ దుస్తులతో వచ్చిన స్థానికులకు ఉచితంగా గర్భాలయ దర్శనం కలిగిస్తున్నారు. అదేవిధంగా ప్రతి శనివారం ఉదయం 7.00 గంటల నుండి 9.00 గంటల వరకు ఆధార్ కార్డు ధ్రువీకరణ ప్రకారం ఉచితంగా దర్శన సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో యాదగిరిగుట్ట మండల ప్రజల విజ్ఞప్తి మేరకు గుట్ట పట్టణ స్థానికులతో పాటు మండల ప్రజలకు కూడా పైన పేర్కొన్న వేళల్లో ఉచిత దర్శన సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆధార్ కార్డు చూపించని వారికి ఎలాంటి దర్శన సౌకర్యం కల్పించబడదని ఈవో ఈ సందర్భంగా సూచించారు. నిర్నిత వేళల్లో మాత్రమే ఈ ఉచిత దర్శనాలు సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన వారికి మాత్రమే అవకాశం ఉంటుందని ఆయన తేల్చి చెప్పారు. ఈ అవకాశాన్ని యాదగిరిగుట్ట మండల భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# తీరు మార్చుకోని కెనడా ప్రభుత్వం

## నిస్సిగ్గుగా దౌత్యవేత్తలపై నిఘా



న్యూఢిల్లీ,అక్టోబర్19 : భారత్‌తో దౌత్యసంబంధాలు తీవ్రస్థాయిలో దెబ్బతింటున్నా కెనడా వైఖరిలో మాత్రం ఎలాంటి మార్పులేదు. ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో మాటల్నే విదేశాంగమంత్రి మెలానీ జోలీ వల్లెవేశారు. అక్కడున్న మిగిలిన దౌత్యవేత్తలపై నిఘా ఉంచామంటూ భారత్‌పై బురదజల్లే ప్రక్రియను కొనసాగించారు. అంతటితో ఆగకుండా భారత్‌ను రష్యాతో పోలుస్తూ అక్కసు వెళ్లగక్కారు. వియన్నా కన్వెన్షన్ ఒప్పంద ఉల్లంఘనకు పాల్పడితే సహించేది లేదని మెలానీ వ్యాఖ్యలు చేశారు. సిక్కుల అతివాద నేత హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకేసు అనుమానితుల జాబితాలో ఏకంగా భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మను చేర్చింది. ఈ పరిణామం రెండు దేశాల మధ్య అగ్గిరాజేసింది. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన్ని, మరికొందరు అధికారుల్ని అక్కడి నుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించింది. ప్రతిగా కెనడా సైతం అదే తరహా నిర్ణయం తీసుకుంది. ఇలా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న తరుణంలో మెలానీ మాట్లాడుతూ రష్యా, భారత్ మధ్య పోలిక తెచ్చారు. 'మా దేశ చరిత్రలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. అంతర్జాతీయ శక్తులు కెనడా గడ్డపై ఇలాంటి అణచివేతకు పాల్పడటాన్ని మేం జరగనివ్వబోం. ఐరోపాలో ఇలాంటివి మేం చూశాం. జర్మనీ, యూకేలో రష్యా ఆ పనిచేసింది. ఇలాంటివాటికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడాల్సి ఉంది' అని జోలీ వెల్లడించారు. కెనడాలో మిగిలిన భారత దౌత్యవేత్తలను కూడా బహిష్కరిస్తారా ? అని అడగ్గా.. 'వారిపై నిఘా ఉంచాం. ఒట్టవా హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తలను బహిష్కరించాం. మిగిలినవారు వాంకోవర్, టొరంటోలో ఉన్నారు. వియన్నా కన్వెన్షన్‌కు విరుద్ధంగా వ్యవహరించే దౌత్యవేత్తలను మేం సహించబోం' అంటూ వ్యాఖ్యలు చేశారు. నిజ్జర్ హత్యకేసులో భారత్ ఏజెంట్ల ప్రమేయం ఉందంటూ గతేడాది ట్రూడో చేసినప్పటినుంచి రెండు దేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే కేవలం నిఘా సమాచారం ఆధారంగా అప్పుడు భారత్‌పై ఆరోపణలు చేశానని, ఆ సమయంలో ఎటువంటి ఆధారాలు లేవని ట్రూడో ఇటీవల అంగీకరించిన సంగతి తెలిసిందే. దీనిపై భారత్ తీవ్రంగా స్పందించింది. భారత్‌పై నిందలు వేస్తున్న విషయం ఆయన మాటల్లోనే తేటతెల్లమైందని మండిపడింది. అయినా కూడా ట్రూడో తన వ్యాఖ్యలను కొనసాగించారు. కెనడియన్లకు సంబంధించిన సమాచారాన్ని భారత దౌత్యవేత్తలు సేకరించారని, వాటిని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు అందజేశారని మరోసారి ఆరోపించారు.

# ఇంఛార్జి కార్యనిర్వహణాధికారివారి అధికార బాధ్యతల స్వీకరణ



శ్రీశైలం ,అక్టోబర్ 19 ( రోమింగ్ న్యూస్ ) : దేవస్థాన ఇంఛార్జి కార్యనిర్వహణాధికారిగా శ్రీ ఇ. చంద్రశేఖరరెడ్డిగారు ఈ రోజు (19.10.2024)ఉదయం పరిపాలనాభవనములో అధికార బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు, వేదపండితులు ఇంఛార్జి కార్యనిర్వహణాధికారి వారికి వేదాశీస్సులను అందజేశారు. అనంతరం వారు అధికారులతో మాట్లాడుతూ అన్నివిభాగాలు కూడా కార్తికమాస ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా భక్తులకు వసతి, మంచినీటి సరఫరా, సౌకర్యవంతమైన దర్శనం, క్యూలైన్ల నిర్వహణ, రద్దీక్రమబద్ధీకరణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల పార్కింగ్, పారిశుద్ధ్యం, లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి, కార్తికపౌర్ణమి రోజున, జ్వాలాతోరణం మరియు పుణ్యనదీహారతి కార్యక్రమాలు, ధార్మిక సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు.

# మహానందీశ్వర స్వామిని దర్శించుకున్న ఏ పి ఈ ఆర్ సి ఫైనాన్స్ మెంబర్ వెంకట రామా రెడ్డి

శ్రీశైలం, అక్టోబర్ 19 ( రోమింగ్ న్యూస్. ) విద్యుత్ శాఖ ఫైనాన్స్ మెంబర్ పూజలు



మహానంది, పల్లెవెలుగు. మహానంది పుణ్యక్షేత్రంలో ఏ పి ఈ ఆర్ సి ఫైనాన్స్ మెంబర్ వెంకట రామా రెడ్డి పూజలు నిర్వహించారు. శనివారం కుటుంబ సమేతంగా మహానంది కి వచ్చిన వారికి టెంపుల్ ఇన్స్పెక్టర్ ఆర్ ఎస్ శ్రీనివాసులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేసి కండువాకప్పి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు. వారివెంట ఏ డి సుబ్రహ్మణ్యం, ఏ ఈ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు ఎమ్మెల్యే బీర్ల నేటి టూర్

1:ఉదయం 11:30 నిమిషాలకు యాదగిరిగుట్ట కొండపైన భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన షెడ్డును,విరాళాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభిస్తారు.

2.మధ్యాహ్నం 12:00 గంటలకు యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లిలో యాదవ సంఘం భవనానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.

3.మధ్యాహ్నం 12:40 నిమిషాలకు యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి గ్రామంలో ఐకెపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు.

4.మధ్యాహ్నం 1:30 నిమిషాలకు ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో FPO ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు.

5.పలు వివాహవేడుకలకు హాజరవుతారు.తదుపరి వివరాలు పర్యటన అనంతరం



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

### బలగం సినిమా ఫేం మొగిలయ్యకు లక్ష రూపాయల ఆర్థిక సాయం



హైదరాబాద్, రోమింగ్ న్యూస్: బలగం సినిమా ఫేమ్ కొమురమ్మకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన సహృదయతను చాటుకున్నారు. కొద్ది రోజుల క్రితం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య స్మారక అవార్డు సభలో పాల్గొన్న రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ బలగం ఫేమ్ కొమురమ్మ, మొగిలయ్య ల ఆర్థిక పరిస్థితికి చలించి తన నెల జీతం నుండి లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మినిస్టర్ క్వార్టర్స్ లోని తన అధికార నివాసంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ సోదరుడు పొన్నం రవిచంద్రతో కలిసి కొమురమ్మ కు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కొమురమ్మ తనకి పెన్షన్ ఇప్పించాలని కోరగా సంబంధిత మంత్రి జూపల్లి కృష్ణరావుతో మాట్లాడి ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

తమ పరిస్థితికి చలించి ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయల చెక్కును అందచేసిన సభాపతి ప్రసాద్ కుమార్ కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కొమురమ్మ తన భర్త మొగిలయ్యకు మెరుగైన వైద్య చికిత్సకు కోసం ఈ డబ్బులు ఉపయోగిస్తానని తెలిపారు.

## యాహ్యా సిన్వర్ హతంతో పెద్ద నష్టమే

### అయినా హమాస్ పోరాటం ఆగదు

### ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ

టెహ్రాన్,అక్టోబర్ 19 : హమాస్ మిలిటెంట్ సంస్థ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ దళాలు హతమార్చడంపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ స్పందించారు. సిన్వర్ మృతి బాధ కలిగిస్తోంది.. అయినప్పటికీ అతడు అమరుడు కావడంతో అంతా అయిపోయినట్లు కాదని ఆయన వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్ దాడిలో అతడు చనిపోయినా హమాస్ ఇంకా ఉనికిలోనే ఉందని.. ఎప్పటికీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 'శత్రువులు తమపై విపరీత దాడులకు పాల్పడుతున్నా సిన్వర్ దృఢ సంకల్పంతో వారికి ఎదురు నిలిచారు. వారి వ్యూహాలకు దీటుగా బదులిచ్చారు. 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌పై జరిపిన దాడులకు సూత్రధారిగా వ్యవహరించి ఇజ్రాయెల్‌ను ఆయన దెబ్బ కొట్టిన తీరును ప్రపంచం ఎప్పటికీ మరిచిపోదు' అని ఖమేనీ అన్నారు. ఇజ్రాయెల్- హెజ్‌బొల్లాల మధ్య జరుగుతున్న పోరులో హమాస్ చీఫ్ నస్రల్లా మరణం తర్వాత లెబనాన్‌లోకి తన బలగాలను పంపేందుకు ఇరాన్ సిద్ధంగా ఉందని ఆ దేశ ఉన్నతస్థాయి అధికారిని ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా వెల్లడించింది. ఇటీవల ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రత్యక్ష దాడికి దిగిన సంగతి తెలిసిందే. దాదాపు 200 బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. అనంతరం దీనిపై ఖమేనీ స్పందిస్తూ హమాస్ అప్పటి అధినేత ఇస్మాయెల్ హనియా, హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా, నిల్ఫోరూషన్ మరణానికి ప్రతీకారంగా ఈ దాడులు చేపట్టినట్లు ప్రకటించారు. అయితే ఇరాన్ తమపై చేసిన క్షిపణుల దాడికి ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధమవు తున్నట్లుగా ఇజ్రాయెల్ పేర్కొంది. అదే జరిగితే తమ స్పందన మరింత తీవ్రంగా ఉంటుందని టెహ్రాన్ ఇప్పటికే హెచ్చరించింది. ఈ పరిణామాల వేళ ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు వార్తలు వచ్చాయి.

# బాల్య వివాహం పిల్లల హక్కులను దోచుకుంటుంది

### సుప్రీంకోర్టు తీర్పు చరిత్రాత్మక మని స్వాగతించిన బండి సాయన్న

### చట్టం అమలుకు మార్గదర్శకాలు జారీ







హైదరాబాద్, రోమింగ్ న్యూస్: మైనర్ల జీవిత భాగస్వామిని ఎంచుకోగల స్వేచ్ఛను బాల్య వివాహాలు ఉల్లంఘిస్తున్నాయని దేశ సర్వోన్నత న్యాయస్థానం చీఫ్ జస్టిస్ వై వి చంద్రచూడ్ స్పష్టం చేశారు.

అపెక్స్ కోర్టు 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్ (సి ఎం ఎఫ్ ఐ) లో సభ్యులైన సేవ సంస్థ మరియు కార్యకర్త నిర్మల్ గోరానా దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ చేస్తు ఆయన పై విధంగా స్పందించారు. ఈ తీర్పు చారిత్రాత్మకమని స్కోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న అభిప్రాయపడ్డారు.

స్పందన కల్చరల్ ఆర్గనైజేషన్ ఫర్ ప్రోగ్రెసివ్ ఎడ్యుకేషన్ (స్కోప్) సంస్థ జస్టిస్ చంద్ర చూడ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ తీర్పు భారత్ 2030 నాటికి చిన్న పిల్లల వివాహం నుండి విముక్తి పొందడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. సి ఎం ఎఫ్ ఐ, 200 కి పైగా సంస్థల యొక్క భాగస్వామ్యంతో, 2023-24 సంవత్సరంలో 1,20,000 కంటే ఎక్కువ చిన్న పిల్లల వివాహాలను ఆపగలిగిందన్నారు.దేశ వ్యాప్తంగా 50,000 కంటే ఎక్కువ 'చిన్న పిల్లల వివాహం లేని గ్రామాలను' సృష్టించిందన్నారు. దేశంలోని బాల్య వివాహ చట్టానికి సంబంధించిన చరిత్రాత్మక తీర్పులో, భారత దేశం యొక్క సుప్రీం కోర్టు చట్టం యొక్క సమర్థవంతమైన అమలుకు మార్గదర్శకాలను జారీ చేసింది మరియు బాల్య వివాహం ఒక బాలిక యొక్క జీవిత భాగస్వామిని ఎంచుకోవడం కోసం తన స్వేచ్ఛను దోచుకుంటుందని చెప్పారు. చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా (సి ఎం ఎఫ్ ఐ) భాగస్వాములైన సమాజం అవగాహన మరియు స్వచ్ఛంద కార్యకలాపాల సంస్థ (సేవా) మరియు కార్యకర్త నిర్మల్ గోరానా అగ్ని పిటిషన్ను విచారిస్తున్నప్పుడు అపెక్స్ కోర్టు తీర్పును స్వాగతిస్తూ " స్కోప్ " అధ్యక్షులు డా. బండి సాయన్న మాట్లాడుతూ ఈ తీర్పు దేశం నుంచి బాల్య వివాహాలను ముగించడంలో వారికి ముఖ్యమైన ప్రోత్సాహం అందిస్తుందన్నారు.

దేశాన్ని 2030 నాటికి బాల్య వివాహం రహితంగా మార్చాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఈ మార్గదర్శకాలను వీలైనంత త్వరగా అమలు చేయాలని ప్రస్తావించారు. స్కోప్, 2030 నాటికి బాల్య వివాహాలను ముగించడానికి దేశవ్యాప్తంగా 400 కంటే ఎక్కువ జిల్లాల్లో పనిచేస్తున్న 200 కు పైగా ఎన్. జి. ఓ ల యొక్క సంకలనం అయిన సి ఎం ఎఫ్ ఐ ఉద్యమానికి కీలక భాగస్వామి. వారు, ప్రభుత్వాలు బాల్య వివాహాల నిషేధ చట్టం (పి సి ఎం ఎ), 2006 యొక్క అమలుకు నిరోధన-సంరక్షణ-పరామర్శ వ్యూహాన్ని మరియు సమాజ ఆధారిత పద్ధతిని అవలంబించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సుప్రీం కోర్టు జారీ చేసిన మార్గదర్శకాల్లో, పాఠశాలలు, మత సంస్థలు మరియు పంచాయితీలు బాల్య వివాహానికి వ్యతిరేకంగా అవగాహన సృష్టించే కేంద్రాలుగా పనిచేయాలన్న దృష్టిని కలిగి ఉండాలి. బాల్య వివాహం ప్రబలిస్తున్న ప్రాంతాలలో, దీని నివారణకు సంబంధించి సమాచారాన్ని పాఠశాల విద్యా కర్రికులంలో చేర్చాల్సిన అవసరం ఉంది. ఈ బెంచ్ సేవా సంస్థ ద్వారా దాఖలు చేసిన పిటిషన్ను విచారిస్తోంది, దీనిలో దేశంలో బాల్య వివాహం పరిస్థితి చాలా తీవ్రంగా ఉన్నది మరియు బాల్య వివాహ చట్టం "పత్రం మరియు ఆత్మ" ప్రకారం అమలవడం లేదని ఆరోపణ చేయబడింది. తీర్పును చదివినప్పుడు, చీఫ్ జస్టిస్ డి వై చంద్రచూడ్ మాట్లాడుతూ, "చట్టం విజయవంతం కావడానికి అనేక రంగాల్లో సమన్వయం ఉండాలి. చట్టం అమలు చేసేవారికి శిక్షణ మరియు సామర్థ్య అభివృద్ధి అవసరం. సమాజ ఆధారిత పద్ధతులు ఉండాలని మేము ప్రధానంగా ఉల్లేఖిస్తున్నాము" అన్నారు. తీర్పుపై స్పందించిన స్కోప్ అధ్యక్షులు డా. బండి సాయన్న, "ఇది మనందరికీ చాలా ముఖ్యమైన తీర్పు. రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక అధికారుల బాల్య వివాహాలను ముగించేందుకు కృషి చేస్తున్న విధానం ప్రశంసనీయంగా ఉంది మరియు ఈ తీర్పు మనకు మరింత బలాన్ని ఇస్తుంది. ఈ దేశాన్ని బాధిస్తున్న ఈ నేరాన్ని స్పష్టంగా నిర్వచించినందుకు సుప్రీం కోర్టుకు మేము హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము మరియు 2030 నాటికి పిల్లలపై ఈ నేరాన్ని ముగించడానికి మనందరం కలిసి కృషి చేస్తామనే నమ్మకం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్క సెకండుకు ఆలస్యం చేయకుండా మరియు గౌరవనీయ సుప్రీం కోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను వెంటనే అనుసరించాలని మేము అభ్యర్థిస్తున్నాము." ముఖ్యంగా, చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా (సి ఎం ఎఫ్ ఐ) ఉద్యమం మరియు దీని భాగస్వామి ఎన్ జి ఓ సంస్థలు దేశవ్యాప్తంగా 1,20,000 కంటే ఎక్కువ చిన్న పిల్లల వివాహాలను విజయవంతంగా అడ్డించినట్లు తెలిపారు. అదనంగా, ప్రభుత్వ యత్నాలు 11 లక్షల కంటే ఎక్కువ పిల్లలను వివాహం కాకుండా చేయడాన్ని కాపాడాయి.

ఈ చరిత్రాత్మక తీర్పు భారతదేశాన్ని ఈ సామాజిక దుర్మార్గాన్ని ముగించడంలో ప్రపంచ పటం పై నిలబెట్టే విధంగా ఉందని ' చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా ' ఉద్యమం స్థాపకుడు భువన్ రిభు తెలిపారు. "ఈ చరిత్రాత్మక తీర్పు మన కోసం ఒక మోటివేషన్ కాగలదు మరియు బాల్య వివాహాన్ని పూర్తిగా నాశనం చేయడం కోసం మన ప్రస్థానంలో ఒక కీలక విజయం గా గుర్తించబడుతుంది. సుప్రీం కోర్టు మరియు ప్రభుత్వ యత్నాలు మన పిల్లల కోసం ఎంత ముఖ్యమో ప్రదర్శించాయి, ఇప్పుడు మాకు అందరికి ముందుకు రావడానికి మరియు ఈ సామాజిక నేరాన్ని ఆపడానికి సమయం వచ్చింది" అని ఆయన అన్నారు.

"మన పిల్లలను కాపాడలేము అంటే, జీవితంలో ఇంకేం కూడా నిజంగా ముఖ్యం కాదు. కోర్టు జారీ చేసిన మార్గదర్శకాలు 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా ' ఉద్యమం ద్వారా ఇచ్చిన పి ఐ సి కె ఇ టీ వ్యూహానికి అనుగుణంగా సమగ్ర విధానాన్ని మరింత బలపరుస్తున్నాయి. బాల్య వివాహం, ప్రాథమికంగా, బాలల అత్యాచారం అని చెప్పవచ్చు. ఈ నిర్ణయం కేవలం మా సంకల్పాన్ని బలపరచడం మాత్రమే కాదు, మేము ఒకటి కష్టసాధ్యంగా చేసినందున, పిల్లలపై జరిగే అత్యంత క్రూరమైన హింస అయిన బాల్య వివాహాన్ని అంతం చేయగలమనే విషయాన్ని కూడా స్పష్టంగా చూపిస్తుంది" అని ఆయన మునుపటి వ్యాఖ్యలను కొనసాగించారు.

'చిన్న పిల్లల వివాహం తీరుస్తున్న భారత్' ఉద్యమానికి చెందిన 200 కంటే ఎక్కువ ఎన్ జి ఓ భాగస్వాములు పి ఐ సి కె ఇ టీ (పాలసీ, సంస్థ, సహకారం, విజ్ఞానం, పర్యావరణం, సాంకేతికత) అనే సమగ్ర వ్యూహాన్ని అనుసరిస్తున్నారు. మత నేతలు మరియు సముదాయాలతో వారు చేసిన ప్రయత్నాల ఫలితంగా ఈ నేరానికి వ్యతిరేకంగా 49 మిలియన్ల పైగా ప్రతిజ్ఞలు నమోదు అయ్యాయి. 2023-24 సంవత్సరంలో, ఈ సంఘం భారత్ వ్యాప్తంగా 50,000 కంటే ఎక్కువ 'బాల్య వివాహం రహిత గ్రామాలను' సృష్టించిందని వివరించారు.

# మోడీ విధానాలే కాంగ్రెస్‌కు రక్ష

### పార్లమెంట్ ఎన్నికల నుంచి గుణపాఠం నేర్వని బిజెపి.. ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా ప్రాంతీయపార్టీలు

న్యూఢిల్లీ,అక్టోబర్19 : మోడీ తీసుకున్న కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాం పేలవంగా మారింది. ప్రజలు మోడీ పిలుపునకు పెద్దగా స్పందించడం లేదు. అందుకే మొన్నటి పార్టమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆదరించారు. కేవలం మోడీ హామీలు నినాదాలుగా మారుతున్నాయి. విధానాలు అటకెక్కుతున్నాయి. బిజెపి కన్నా కాంగ్రెస్ మేలన్న వాదన మెల్లగా బలోపేతం అవుతోంది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా బిజెపి గెలిచింది. దీంతో ఎన్‌డిఎ మిత్రపక్షాల అండతో మోడీ గద్దెనెక్కారు. ఇప్పటికీ మోడీ తన విధానాలు మార్చుకోవడం లేదు. ఈ క్రమంలో ప్రాంతీయ పార్టీలు తేడా వస్తే మోడీని గద్దె దింపడానికి వెనకాడరు. మరోవైపు ప్రాంతీయ పార్టీలకు దర్యాప్తు సంస్థల పనితీరు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ్, ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. నిజానికి అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్

ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు.తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం. ఇప్పుడు మోదీ కూడా ప్రాంతీయ పార్టీలను బలహీనపరిస్తే చివరకు ప్రధాన పోటీ మళ్లీ బీజేపీ, కాంగ్రెస్‌లకే పరిమితం కావడం ఖాయం. లేదా ప్రాంతీయ పార్టీలె కాంగ్రెస్ గొడుగు కింద బలంగా మారుతాయి. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. లోక్‌సభ ఎన్నికలకోసం మోదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది.



తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి, జనసేన కారణంగగా బిజెపి నిలదొక్కుకో గలిగింది. సొంతంగా ఇప్పుడు పోటీ చేసినా ఆ పార్టీకి ఒక్కసీటు కూడా రాదు. కర్ణాటకలో అంతరించిపోయే స్థితిలో జనతాదళ్ (ఎస్) బీజేపీతో చేతులు కలిపింది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కంటే మోదీ ప్రాంతీయ పార్టీలను అణిచివేయడంపైనే అధికదృష్టి సారిస్తున్నారే మోనని ఒకరకంగా అనిపిస్తోంది. ఈడీ, సీబీఐలను ప్రయోగించి మహారాష్ట్రలో నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ, శివసేనలను బీజేపీ చీల్చగలిగింది. పంజాబ్‌లో అకాలీదళ్‌ను దెబ్బతీసింది. బిహార్‌లో లోక్ జనశక్తిని ముక్కలు చేసింది. నితీశ్ కుమార్‌కు పొమ్మనకుండా పొగపెట్టి పంపించింది. తరవాత మళ్లీ దారికి తెచ్చుకుంది. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి నేతృత్వంలోని

బీఎస్పీని బీజేపీ నిర్వీర్యం చేసింది. సమాజ్‌వాది పార్టీని అస్తిత్వం కోసం పోరాడే పరిస్థితిని కల్పించింది. ఒడిషాలో నవీన్ పట్నాయక్ తర్వాత బీజేడీ భవిష్యత్ ఏమిటన్నది ప్రశ్నార్థకమైంది. తాజాగా జార్ఖండ్‌లో కూడా హేమంత్ సోరెన్‌ను వెంటాడుతోంది. దేశంలో అనేక చిన్నా చితక, ఉప ప్రాంతీయ పార్టీలు మోదీ భయంతో బీజేపీతో చేతులు కలపక తప్పడం లేదు. అయితే ప్రజల ఆకాంక్షలకోసం ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయో అవి ఆ ఆకాంక్షలను విస్మరించి అధికారాన్ని కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయ్యేలా చూశాయి. అరాచక పాలనతో పాటు, విపరీత అవినీతికి పాల్పడ్డాయి. ఇవాళ ప్రజలు కాంగ్రెస్

వైపో, బీజేపీ వైపో మళ్లుతున్నారంటే అందుకు ప్రధాన కారణం ప్రాంతీయ పార్టీల నేతల స్వయం కృతాపరాధాలే అని చెప్పుకోవాల్సిందే. ఈ క్రమంలో బిజెపి తన విధానాలు మార్చుకుంటే తప్ప మరింతగా నిలబడలేదు. ప్రజల్లో ఆందరణ పొందలేదు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం
20 అక్టోబర్
2024





# మూసీ పేరుతో ప్రజాధనం లూటీ

## మురికినీటి యంత్రాలను ఉపయోగించడం మేలు

## ఇప్పటికే ఏర్పాటుచేసిన వాటిని ఉపయోగించాలి

## నాగోలు శుద్ధి కేంద్రాన్ని సందర్శించిన కెటిఆర్





హైదరాబాద్,అక్టోబర్19 : మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ( విమర్శించారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను

కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నాగోల్‌లోని ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. నాగోల్‌లో దేశంలోనే అతిపెద్ద మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని నిర్మించామని చెప్పారు. ఇక్కడ శుద్ధి చేసిన నీళ్లు నల్లగొండ జిల్లాకు పోతాయన్నారు. రేవంత్ రెడ్డి కొత్తగా చేసేదేం లేదన్నారు. ఈ ఎస్టీపీలను సక్రమంగా నడుపుకుంటే చాలన్నారు. మూసీ నది హైదరాబాద్ ఒక వరమని, దానిని మురికి కూపంగా మార్చింది కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలేనని చెప్పారు. హైదరాబాద్‌లో రోజూ 20 కోట్ల లీటర్ల మురికినీరు ఉత్పత్తి అవుతున్నదని తెలిపారు. దక్షిణాసియాలోనే వంద శాతం మురుగు శుద్ధి చేసే నగరం లేదని వెల్లడించారు. మురుగునీటిని వంద శాతం శుద్ధి చేస్తున్నది ఒక్క హైదరాబాద్‌లోనేనని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే ఈ ఘనతను సాధించామన్నారు. రూ.3,800 కోట్ల ఖర్చుతో ఎస్టీపీల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. నగరంలోని 54 నాలాల నుంచి మూసీలోకి మురికి నీరు వస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఎస్టీపీలను రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో 57.7 కిలోమీటర్లు మూసీ ప్రవహిస్తుందన్నారు. మూసీపై 15 చోట్ల బ్రిడ్జిలను నిర్మించాలని ప్రణాళికలు రూపొందించామని వెల్లడించారు. చారిత్రక, వారసత్వ సంపదను కాపాడుతూ ఆధునికంగా నిర్మించాలని నిర్ణయించామన్నారు. బ్రిడ్జిల నిర్మాణానికి రూ.545 కోట్లు మంజూరు చేశామన్నారు. రోడ్ కం బ్రిడ్జ్ కం చెక్ డ్యాం నిర్మించాలనుకున్నామని చెప్పారు. మూసీపై రూ.10 వేల కోట్లతో భారీ స్కై ఓవర్ నిర్మించాలనుకున్నామని తెలిపారు.ఎంత శుద్ధి చేసినా మూసీ నీళ్లు తాగేవి కాదని చెప్పారు. అందువల్ల కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తేవాలని నిర్ణయించామన్నారు. గోదవారి నుంచి నీళ్లు తెచ్చేందుకు రూ.1100 కోట్లతో ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ఆ ప్రాజెక్టుకు గతేడాది మే 18న శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. మూసీ పేరుతో ప్రజాధనాన్ని లూటీ చేసేందుకు రేవంత్ రెడ్డి ఎ÷-లాన్ వేశారని చెప్పారు. రూ.26 వేల కోట్లతో మొత్తం మూసీ పునరుజ్జీవం అవుతుందని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్‌కు మూటలు మోయడానికి రేవంత్ రెడ్డి దొరికాడని చెప్పారు. హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. మూసీ బఫర్ జోన్‌లో ఉన్నవాళ్లను కబ్జాదారులని రేవంత్ ముద్ర వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తనను మూసీ వద్ద 3 నెలలు ఉండాలని అంటున్నడు.. 60-70 ఏండ్ల నుంచి ప్రజలు ఇక్కడే ఉంటున్నారని తెలుసుకోవాలన్నారు. మూసీ పక్కన తాను మూడు నెలలు కాదు మూడేండ్లు ఉంటానని స్పష్టం చేశారు. మూసీ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని, కొత్తగా రేవంత్ చెప్పాల్సింది లేదన్నారు. సోకుల కోసం పేదలను రోడ్డున పడేయొద్దని ముఖ్యమంత్రికి సూచించారు. రేవంత్ తన కుర్చీ కాపాడుకోవడానికి కావాలంటే చందాలిస్తామన్నారు. 2400 కిలోమీటర్ల పొడవైన నమామి గంగే ప్రాజెక్టు కోసం ప్రధాని మోదీ రూ.40 వేల కోట్లు ఖర్చు చేశారని, మూసీ కోసం రేవంత్ కిలోమీటర్‌కు రూ.2700 కోట్లు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. మూసీకి రెండువైపుల రిటెయినింగ్ వాల్ కట్టాలని సూచించారు. మూసీ మీద ఎక్స్‌ప్రెస్ వే నిర్మించాలని చెప్పారు. అంతకంటే కొత్తగా రేవంత్ రెడ్డి చేయాల్సిందేమీ లేదన్నారు. మూసీ బాధితులకు తామంతా అండగా నిలబడతామని చెప్పారు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్ లేకుండానే ఇం÷-లడెందుకు కూలగొడుతున్నారని ప్రశ్నించారు. ఇండ్లు ఖాళీ చేయాలని అధికారులు అడిగితే నిలదీయాలని ప్రజలకు సూచించారు. మూసీ పేరుతో జరుగుతున్న లూటీకి చరమగీతం పాడాలన్నారు. నాలా అభివృద్ధి పనుల వల్ల గతంలో మునిగిన కాలనీలు ఇప్పుడు సురక్షితంగా ఉన్నాయన్నారు.

ముఖ్యమంత్రి గ్రాఫిక్స్ మాయాజాలానికి మీడిగా ఆగం కావొద్దన్నారు. మూసీలోని మురికి నీరు ఎస్టీపీలో ఎలా శుభ్రం అవుతుందో కేటీఆర్ చూపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీవరేజ్ ఎ÷-లాంట్ల ఏర్పాటును కేటీఆర్ చేపట్టారని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. రూ.3800 కోట్లతో 31 ఎస్టీపీల నిర్మాణాన్ని చేపట్టామని వెల్లడించారు. స్వచ్ఛమైన నీరు మూసీలోకి వదలాలని ఈ ఎస్టీపీలను నిర్మిస్తున్నామని తెలిపారు. మూసీపై 15 బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని భావించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మూసీ ప్రాజెక్టుపై డీపీఆర్ లేదని, ఎస్టిమేషన్ లేదని విమర్శించారు. ప్రజలకు ఇబ్బంది పెట్టే చర్యలకు పాల్పడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మూసీ పరివాహక ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు.

# రేవంత్ సర్కార్‌కు బండి అండ

### ప్రభుత్వాన్ని కాపాడేందుకు తంటాలు

### ట్విట్టర్ వేదికగా కెటిఆర్ విమర్శలు

### మద్యం ధరలపై ధ్యా తప్ప రేవంత్‌కు మరోటి లేదని ఎద్దేవా

హైదరాబాద్,అక్టోబర్ 19 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశిస్తూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డి సీఎం కుర్చీని కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయ పడుతున్నారంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక బీజేపీ అనుబంధ ప్రభుత్వమా? అంటూ కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. ముఖ్యమంత్రి సీటు నుంచి రేవంత్ రెడ్డిని దించేందుకు కాంగ్రెస్ మంత్రులే కుట్రలు చేస్తున్నారని బండి సంజయ్ అన్నారు. వారు సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారని.. మూసీ, హైడ్రా, గ్రూప్- 1 విషయంలో సీఎం రేవంత్ తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే నష్టపోతారని హెచ్చరించారు. హైడ్రా, గ్రూప్-1 పరీక్షల ఆందోళలను మంత్రులు తమకు అనుకూలంగా మలచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. రేవంత్ రెడ్డిని కాపాడేందుకు బండి సంజయ్ తపిస్తున్నారని, తెలంగాణలో ఉన్నది బీజేపీ అనుబంధ ప్రభుత్వంలా కనిపిస్తోందంటూ కేటీఆర్ చురకలు అంటిస్తూ ట్వీట్ చేశారు. ఇకపోతే తెలంగాణ ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు లేదని బీఆర్ఎస్ నేత కేటీఆర్ మరో ట్వీట్ చేశారు. మందుపై ఉన్న ధ్యాస మంచి బోధన, మందుబిళ్లలు, మూసీ బాధితులు, మంచినీళ్లపై లేదన్నారు. అలాగే పింఛన్ల పెంపుపై సీఎంకు శ్రద్ధ లేదన్నారు. ప్రభుత్వానికి మద్యంపై ఉన్న ధ్యాస రైతు భరోసా పెంపుపై లేదని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వంపై అడ్డగోలు ఆరోపణలు చేశారని, అధికారంలోకి వచ్చిన తర్వాత అడ్డగోలుగా ధరలు పెంచేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు పెంచుకో - దంచుకో - పంచుకో అన్న చందంగా ఉందని విమర్శించారు. నేడు మద్యం ధరల పెంచారని, రేపు ఏం పెంచుతారో, ఎంతెంత వసూలు చేస్తారో చూడాలంటూ ట్విటర్ వేదికగా కేటీఆర్ విమర్శించారు.

# మంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఆధారంగా రైతుభరోసా



హైదరాబాద్,అక్టోబర్ 19 : తెలంగాణ మంత్రివర్గ ఉపసంఘం నివేదిక వచ్చిన తర్వాత రాబోయే సీజన్ నుంచి రైతుభరోసా పథకం అమలు చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. పంట బీమా పథకం వచ్చే సీజన్ నుంచి అమలు చేస్తామని వెల్లడించారు. రాష్ట్రంలో రైతు బీమా, రుణ మాఫీ, రైతు భరోసా, ధాన్యం, పత్తి, ఇతర పంటల కొనుగోళ్లు కనీస మద్దతు ధర, ఇతర వ్యవసాయ అంశాల గురించి మంత్రి మాట్లాడారు. మంత్రివర్గ ఉపసంఘం నివేదిక రాగానే రాబోయే పంట కాలం నుంచి రైతులకు ఎకరాకు రూ.7500 సాయం అందిస్తామని తెలిపారు. హైదరాబాద్ బీఆర్కేఆర్ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతు కుటుంబాలను గుర్తించి డిసెంబరులోగా వారి బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేస్తామన్నారు. అదేవిధంగా రూ.2 లక్షలకు పైగా రుణాలు ఉన్న, నిర్ధరణ కాని రైతు కుటుంబాల కోసం త్వరలో షెడ్యూల్ ప్రకటించి అర్హులైన వారికి న్యాయం చేస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల కారణంగా దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10 వేలు పరిహారం ఇస్తున్నామన్నారు. కేంద్రం ప్రకటించిన కనీస మద్దతు ధర(ఎంఎస్పీ)కే అన్ని పంటలను కొనుగోలు చేస్తున్నప్పటికీ... ప్రస్తుతం 25 శాతం మాత్రమే తీసుకుంటుందని కేంద్రం చెప్పారు. పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కేంద్రానికి లేఖ రాశామని మంత్రి

తుమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి, టీజీ సీడ్స్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, రైతు సంఘాల నేతలు సారంపల్లి మల్లారెడ్డి, పశ్య పద్మ, నల్లమల వెంకటేశ్వరరావు, లోకసాని పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాలో దారుణం

### మహిళను ఆటోలో ఎక్కించుకుని అత్యాచారం

నిజామాబాద్,అక్టోబర్ 19 : నిజామాబాద్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఓ మహిళపై నలుగురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆటోలో మహిళను ఎక్కించుకుని తీసుకెళ్లి వారు ఈ అఘాయిత్యానికి పాల్పడ్డారు. శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా.. శనివారం ఉదయం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి ఒంటరిగా ఉన్న మహిళను పలువురు వ్యక్తులు ఆటోలో నిజామాబాద్ బస్టాండ్ వద్ద ఎక్కించుకున్నారు. అక్కడి నుంచి డిచ్‌పల్లి ప్రాంతానికి తీసుకువెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలు నగరానికి చేరుకుని శనివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఒకటో పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారు డిచ్‌పల్లికి చెందిన వారిగా పోలీసులు అనుమానిస్తున్నారు. బాధిత మహిళను వెంటబెట్టుకుని ఘటనాస్థలికి తీసుకెళ్లి పోలీసులు పరిశీలించారు. బస్‌స్టాండ్ వద్ద ఆటోకు సంబంధించిన వీడియో ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

# చెరువులోకి దూసుకెళ్లిన డ్రైవింగ్ కారు

### స్థానికుల సాయంతో ఇద్దరూ క్షేమం

జనగామ,అక్టోబర్ 19 : ఓ వ్యక్తి డ్రైవింగ్ నేర్చుకుంటుండగా కారు చెరువులోకి దూసుకెళ్లింది. డ్రైవింగ్ నేర్చుకుంటున్న వ్యక్తి, నేర్పుతున్న వ్యక్తి ఇద్దరూ కారులోనే చిక్కుకుపోయారు. స్థానికులు గమనించి వారికి సాయం చేయడంతో ఇద్దరూ సురక్షితంగా ఈదుకుంటూ బయటికి వచ్చారు. జనగామ పట్టణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జనగామలోని బతుకమ్మ కుంట పక్కన ఉన్న గ్రౌండ్‌లో ఓ వ్యక్తి మరో వ్యక్తికి కారు డ్రైవింగ్ నేర్పుతున్నాడు. ఈ క్రమంలో అయోమయానికి గురైన ట్రెయినీ డ్రైవర్ కారు బ్రేక్‌కు బదులుగా యాక్సిలేటర్ తొక్కాడు. దాంతో కారు చెరువులోకి దూసుకెళ్లింది. ఇది గమనించిన స్థానికులు డోర్ లాక్ తీసి ఈదుకుంటూ రండి అని సూచించగా లాక్ రాలేదు. దాంతో విండోలోంచి దూకి ఈదుకుంటూ ఒడ్డుకు చేరారు. కారు ఇంకాస్త లోపలికి వెళ్లి ఉంటే ఇద్దరి ప్రాణాలు పోయేవి. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ముగ్గురు యువకులకు శిరోముండనం

### *యువకుడి ఆత్మహత్యా యత్నం... పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు*


నాగర్‌కర్నూల్,అక్టోబర్ 19 : జిల్లాలో అమానుషం చోటు చేసుకుంది. ఓ కేసు విషయంలో లింగాల పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ముగ్గురు యువకులతో ఓ ఎస్సై దురుసుగా ప్రవర్తించాడు. తన ముందే ఓ యువకుడు తల దువ్వుకున్నాడని కోపంతో ఊగిపోయిన ఎస్సై.. ముగ్గురు యువకులకు గుండు గీయించాడు. దీంతో మనస్తాపానికి గురైన యువకుడు ఆత్మహత్యకు యత్నించాడు. నాగర్‌కర్నూలు జిల్లా లింగాల వద్ద ఓ పెట్రోల్ బంక్ సిబ్బందితో ముగ్గురు యువకులకు ఇటీవల గొడవ జరిగింది. దీనిపై పెట్రోల్ బంక్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముగ్గురు యువకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించిన ఎస్సై జగన్మోహన్ రెడ్డి.. వారికి వార్నింగ్ ఇచ్చాడు. ఆ సమయంలో ఓ యువకుడు తల దువ్వుకోవడంతో ఎస్సై సీరియస్ అయ్యాడు. నా ముందే తలదువ్వుకుంటావా అని వారిపై కోపంతో రెచ్చిపోయాడు. వెంటనే

ముగ్గురు యువకులకు గుండు గీయించాడు. ఇలా అందరిముందు గుండు గీయించడంతో ముగ్గురు యువకులు మనోవేదనకు గురయ్యారు. వారిలో నితీశ్ అనే యువకుడు తీవ్ర మనస్తాపం చెందాడు. తన పరువు పోయిందని భావించి ఉరివేసుకుని ఆత్మహత్యకు యత్నించాడు. వెంటనే అతడిని నాగర్‌కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం నితీశ్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మిగతా ఇద్దరు యువకులను ఊరు విడిచి హైదరాబాద్ వెళ్లిపోవాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ఇప్పుడు సంచలనంగా మారింది. అయితే ఇంత జరిగినప్పటికీ ఆ పోలీసులు మాత్రం తమ బుద్ధిని పోనిచ్చుకోలేదు. ఈ వివరాలు ఎక్కడా వెల్లడించవద్దంటూ హుకుం జారీ చేశారు.

# గ్రూప్-1 నిర్వహించలేని అసమర్థులు

### బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ ఎంపి చామల

### వారిని నమ్మితే మోసం తప్పదని హెచ్చరిక



హైదరాబాద్,అక్టోబర్ 19 : గత పదేళ్లుగా నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ -1 పరీక్ష నిర్వహించ లేదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నియమాకాలను భర్తీ చేస్తుందని వివరించారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు లభించాయన్నారు. జీవో 29పై అనవసర అపోహలు సృష్టిస్తున్నారని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ....బీఆర్ఎస్ నేతలు రెచ్చగొట్టి వివాదాలు సృష్టిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో29 వల్ల 3,800 మందికి ఎక్కువగా మెయిన్స్ రాసే అవకాశం దక్కిందని చెప్పారు. రిజర్వేషన్లలో అన్యాయం ఉంటే కోర్టులు ఊరుకుంటాయా? సింగల్ బెంచ్, డివిజన్ బెంచ్ ఓకే చేశాయి కదా అని తెలిపారు. కొంతమంది రాజకీయ నేతలు 33,383 మంది అభ్యర్థుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న పనిని అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. కోర్టు దిక్కరణకు పాల్పడుతున్నారని అన్నారు. గ్రూప్ -1 అభ్యర్థుల జీవితాలతో ఆడుకోవాలని చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కుట్రలు చేస్తున్నారని ÷ర్ అయ్యారు. గ్రూప్ -1 మెయిన్స్ కు 1:100 కావాలని అడుగుతున్న వారే ఈ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. డీఎస్సీ పరీక్షను కూడా ఇలాగే అడ్డుకోవాలని చూశారని..11 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తుచేశారు. గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యధావిధిగా జరుగుతాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# నీటి నుంచి బయటపడని చెన్నై శివారు ప్రాంతాలు


చెన్నై,అక్టోబర్ 19 : నగరంలో, శివారు ప్రాంతాల్లో కుండపోత వర్షం ఆగి మూడు రోజులు దాటినా శివారు ప్రాంతాల్లోని వారంతా ఇంకా జలదిగ్బంధంలో ఉన్నారు. కార్పొరేషన్ అధికారుల సమాచారం మేరకు శివారు ప్రాంతాల్లో సుమారు 500 కుటుంబాలు వాననీటిలోనే కాపురం చేస్తున్నారు. నగర శివారు ప్రాంతాలైన చోళవరం, రెడ్‌హిల్స్, వేళచ్చేరి, ఆవడి, తాంబరం, ముడిచ్చూరు, ముగిలివాక్కం తదితర ప్రాంతాల్లో ఇళ్లచుట్టూ చేరిన ననీటిలోనే అవస్థలు పడుతున్నారు. రెడ్‌హిల్స్ సమీపం కుమరన్ నగర్ ప్రాంతాల్లో నివసిస్తున్నవారిని అగ్నిమాపక సిబ్బంది రబ్బరు పడవల్లో తరలిస్తున్నారు. ఇదే విధంగా శ్రీరామ్‌నగర్, మీనాక్షి నగర్, సన్‌సిటీ మహామేరు నగర్, పాడియనల్లూరు, సెంథిల్‌వేలన్ నగర్ మధురవాయల్, వానగరం, అంబత్తూరు పారిశ్రామిక వాడ, తాంబరం సమీపం ముడిచ్చూరు ప్రాంతాల్లోనూ మూడు రోజులుగా వాననీటిలోనే స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు కూడా నిలిపివేశారు. దీంతో నిత్యావసర సరకుల కోసం స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కార్పొరేషన్ కార్మికులు ఈ ప్రాంతాల్లో దోమలబెడద నివారించేందుకు ఫాగింగ్ చేస్తున్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 అక్టోబర్ 2024





# అమరావతి చరిత్రను తిరగ రాస్తున్నాం



### రాజధాని కలను సాకారం చేస్తున్నాం

### అమరావతిలో రాజధాని నిర్మాణ పనుల పునఃప్రారంభం

### సిఆర్‌డిఎ పనులను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

అమరావతి,అక్టోబర్19 : అమరావతిలో రాజధాని నిర్మాణ పనులను సీఎం చంద్రబాబు పునఃప్రారంభించారు. సీఆర్‌డీఏ ఆఫీసు పనులను ప్రారంభించి ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెం వద్ద పనులు ప్రారంభించారు. భవన ప్రాంగణంలో సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ పూజా కార్యక్రమం నిర్వహించారు. రూ.160 కోట్లతో గతంలో తెదేపా హయాంలో ఏడంతస్తుల్లో సీఆర్‌డీఏ కార్యాలయ పనులు చేపట్టారు. ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణాన్ని 2017లో ప్రారంభించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను నిలిపేశారు. మొత్తం 3.62 ఎకరాల్లో జీ ప్లస్ 7 భవనాన్ని ఇక్కడ ప్రభుత్వం నిర్మిస్తోంది. అదనంగా పార్కింగ్, ల్యాండ్ స్కేపింగ్‌కు 2.51 ఎకరాల విస్తీర్ణం కేటాయించారు. ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్స్, ఇంటీరియర్స్, ఎలక్ట్రిక్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. 'చరిత్రను తిరగ రాసేందుకు మనమంతా ఇక్కడ సమావేశమయ్యాం. రాష్ట్ర విభజన సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సైబరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దిన ఘనత మాదే. ముందుచూపుతో ఆనాడే సైబరాబాద్‌లో 8 వరుసల రోడ్లు వేశాం. శంషాబాద్ విమానాశ్రయానికి 5 వేల ఎకరాలు ఎందుకని అందరూ ప్రశ్నించారు. అభివృద్ధికి అడ్డుపడే వారు ప్రతిచోటా ఉంటారు. అమరావతి రైతులను ఒప్పించి భూమి సేకరించాం. రాజధాని, సమాజ హితం కోసం మీరంతా భూములు ఇచ్చారు. అమరావతి కోసం 54 వేల ఎకరాలు సేకరించాం. మహిళా రైతులు వైకాపా ప్రభుత్వంపై గట్టిగా పోరాడారని అన్నారు. 'రాష్ట్రానిక మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని.. ప్రతిచోటా చెప్పాను. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం' అని చంద్రబాబు వెల్లడించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులను అభినందించిన సీఎం... భూసేకరణ లో మంత్రి నారాయణ చాకచక్యంగా వ్యవహరించారని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు బావుంటుందని రైతులు ఇంత పెద్ద ఎత్తున భూమి ఇచ్చారని తెలిపారు. దాదాపు 4300 ఎకరాలు భూ సేకరణ చేశామని... మీరు సమాజహితం కోసం భూమి ఇస్తే గడచిన ప్రభుత్వం అమరావతి రైతాంగంను చాలా బాధపెట్టిందని మండిపడ్డారు. రైతు మహిళలు వీరోచితంగా పోరాడారని.. రాణి రుద్రమ కన్నా వీరోచితంగా పోరాడారని కొనియాడారు. ' మీరు పడిన ఇబ్బందులు నేను చూశాను.. మీ ఉద్యమం కోసం జోలేపట్టి ఆర్థిక సాయం చేశాం. న్యాయస్థానం నుంచి దేవస్థానంకు వెళితే అడ్డుకున్నారు మీరు రోడ్డుపై భోజనం చేశారు. దైవ నిర్ణయం...ఈ భూమి పవిత్రమైనది. ప్రపంచంలోని అన్ని క్షేత్రాల్లో పవిత్ర మట్టి, నీరు తెచ్చాం. ఈ బిల్డింగ్‌ను వెంటనే కాస్త మార్పులు చేర్పులతో 160 కోట్లతో దీన్ని ప్రారంభించాం. నాలుగు నెలల్లో పనులు ప్రారంభిస్తాం అన్నారు. 121 రోజున మరల వచ్చి ఈ భవనాన్ని ప్రారంభిస్తాం. రాష్ట్రానికి నడిబొడ్డున అమరావతి ఎటు చూసినా 12 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. విశాఖపట్నం, కర్నూలు వెళ్లి అమరావతి ఏకైక రాజధాని అని చెపుతున్న. విశాఖ ఆర్థిక రాజధానిగా, కర్నూలులో హై కోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. ఇప్పటికీ లీజ్ పీరియడ్ అయిపోయింది అందుకు కొంత సమయం తీసుకున్నాం. రెండో ఇన్‌స్టాల్‌మెంట్ కోసం రైతులకు కౌలుగా రూ. 222 కోట్లు త్వరలో ఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయ కూలీలకు 5000 చొప్పున కూలీ ఇస్తున్నాం'అని వెల్లడించారు.

'మన సంకల్పం చాలా గొప్పది...హైదారాబాద్ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు . అక్కడ సంపద సృష్టించాను. ఔటర్ రింగ్ రోడ్డు ఆధారంగా అక్కడి ప్రభుత్వం వేల కోట్లు సాధిస్తోంది. లక్ష కోట్లు అవుతుంది అని మాట్లాడారు. అమరావతికి డబ్బులు పెట్టక్కర్లేదు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ ఉండే క్యాపిటల్. రాజధాని ప్రారంభించాం మరలా రాష్ట్రమంతా, అమరావతిలోనూ రేట్లు పెరిగాయి. ప్రభుత్వ డబ్బులు ఒక్క రూపాయి అవసరం లేదు. నిన్న బెంగళూర్‌లో ఆయన ఇల్లు మునిగింది.... అమరావతి కాదు. వేరే వాడు చెడిపోవాలి అనుకుంటే మనమే చెడిపోతాం. అమరావతి అనే పేరు సబబు అని రామోజీ రావు సూచించారు. నూటికి నూరు శాతం అమరావతిని ప్రజలు ఆమోదించారు. ఇది దేవతల రాజధాని. ఈ ప్రాంతంలో ఒక్క ఎండ తప్ప అన్ని అనుకూలతలే. బ్లూ, గ్రీన్ కాన్సెప్ట్‌తో నగర నిర్మాణం చేయాలనుకున్నాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

# కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ

### కేబినేట్ తీర్మానాన్ని ఆమోదించిన లెఫ్ట్‌నెంట్ గవర్నర్

శ్రీనగర్,అక్టోబర్ 19 : జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంత్రివర్గం చేసిన తీర్మానాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదించారు. ఈ అంశాన్ని ప్రధానితో పాటు కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు క్యాబినెట్ సమావేశంలో ఓ అంగీకారానికి వచ్చారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు సంబంధించిన విషయాలపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో సమావేశమయ్యేందుకు ముఖ్యమంత్రి త్వరలో దిల్లీ వెళ్లనున్నట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా..మొదటి శాసనసభా సమావేశం నవంబర్ 4న జరగనున్నట్లుగా క్యాబినెట్ పేర్కొంది. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీ సభ్యులతో ప్రమాణం చేయించేందుకు ముబారిక్ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించాలని సిఫార్సు చేసింది. శాశ్వత స్పీకర్ ఎన్నికయ్యే వరకూ గుల్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన జమ్మూకశ్మీర్ తొలి ముఖ్యమంత్రిగా నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ) నాయకుడు ఒమర్ అబ్దుల్లా(54) ప్రమాణం చేశారు. అయితే జమ్మూకశ్మీర్ పూర్తిస్థాయి రాష్ట్రంగా ఉన్నప్పుడు 2009 నుంచి 2014 వరకు ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2019లో అధికరణం 370తో పాటు.. జమ్మూకశ్మీర్ రాష్ట్రహోదాను కేంద్రం రద్దు చేసిన సంగతి తెలిసిందే. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత తొలిసారి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సీ-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. 90 స్థానాల శాసనసభలో ఎన్‌సీ 42 సీట్లలో, కాంగ్రెస్ 6 స్థానాల్లో నెగ్గింది. అబ్దుల్లా కుటుంబం నుంచి సీఎంగా పగ్గాలు చేపట్టిన మూడో వ్యక్తి ఒమర్ అబ్దుల్లా. తాత షేక్ అబ్దుల్లా, తండ్రి ఫరూక్ అబ్దుల్లా కూడా గతంలో సీఎంగా విధులు నిర్వహించారు. ఇటీవల జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) విజయం సాధించిన అనంతరం ఒమర్ అమర్ అబ్దుల్లా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలనే డిమాండే తొలి క్యాబినెట్ తీర్మానమని పేర్కొన్నారు.

# జార్ఖండ్‌లో కాంగ్రెస్, జెఎంఎం పొత్తు

### 70 సీట్లలో కలిసి పోటీచేయాలని నిర్ణయం

రాంచీ,అక్టోబర్ 19 : ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ.. అధికార కూటమి పార్టీలైన జేఎంఎం, కాంగ్రెస్ మధ్య పొత్తు కుదిరింది. 81 అసెంబ్లీ స్థానాలకుగానూ 70చోట్ల ఈ రెండు పార్టీలు అభ్యర్థులను నిలబెడతాయని ఝార్ఖండ్ ముఖ్యమంత్రి, జేఎంఎం నేత హేమంత్ సోరెన్ వెల్లడించారు. 'సీట్ల పంపకాలపై ప్రస్తుతం మరిన్ని వివరాల్లోకి వెళ్లదల్చుకోలేదు. మా మిత్రపక్షాల నేతల సమక్షంలో సీట్ల సంఖ్యను ఫైనల్ చేసుకుంటామని మీడియాకు వెల్లడించారు. మిగతా 11 స్థానాల్లో ఆర్జేడీ, వామపక్ష పార్టీలతో చర్చలు జరుగుతున్నట్లు తెలిపారు. అయితే సోరెన్ ప్రకటనపై ఆర్జేడీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జేఎంఎం, కాంగ్రెస్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నాయంటూ స్పందించింది. ఎన్నికల్లో పోటీ విషయంలో తమ ముందు అన్ని అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. 15- 18 స్థానాల్లో ఒంటరిగానే భాజపాను ఓడించే సత్తా ఆర్జేడీకి ఉందని వ్యాఖ్యానించింది. ఝార్ఖండ్ (ఏఠజీసీఠజీనిట) ఎన్నికలకు ఇటీవలే నోటిఫికేషన్ వచ్చిన సంగతి తెలిసిందే. ఈ రాష్ట్రంలో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 13, 20 తేదీల్లో ఓటింగ్ జరగనుండగా.. అదే నెల 23వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి. ఇదిలావుంటే ఎన్నికల వేళ ఝార్ఖండ్ తాత్కాలిక డీజీపీ అనురాగ్ గుప్తాపై ఎన్నికల సంఘం వేటువేసింది. తక్షణమే ఆయన్ను విధుల తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఎన్నికల నిర్వహణ విషయంలో గతంలో ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఆయన్ను పక్కన పెట్టాలని తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ మేరకు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

# దేశ భవిష్యత్‌ను నిర్ణయించే మహా ఎన్నికలు

### దేశరాజకీయాలను ఈ ఫలితాలు మరుస్తాయన్న అఖిలేశ్

### మహా వికాస్ అఘాడీ పొత్తులో ఎస్పీకి 12 సీట్లు

ముంబయి,అక్టోబర్ 19 : మహారాష్ట్రలో నవంబర్ 20న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రతిపక్ష 'మహా వికాస్ అఘాడీ' సీట్ల పంపకంలో భాగంగా సమాజ్‌వాదీ పార్టీకి 12 స్థానాలు ఇవ్వాలని కోరినట్లుగా సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు. తమ పార్టీకి బలమున్న కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించామని తెలిపారు. మహారాష్ట్రలోని ధూలే నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా ఇర్షాద్ జహగీర్దార్‌ను ప్రకటిస్తున్నట్లుగా ఆయన పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర భవిష్యత్తును మాత్రమే కాకుండా దేశ భవిష్యత్తును కూడా నిర్ణయిస్తాయని ఆయన అన్నారు. ధూలే నగరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ భాజపాపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో పార్టీలను విభజించి.. అధికారాన్ని దొంగిలించిందని అఖిలేష్ దుయ్యబట్టారు. అసెంబ్లీకి విద్యావంతులైన ఎమ్మెల్యేలను పంపడం ప్రజల బాధ్యత అని పేర్కొన్నారు. 'మహారాష్ట్ర ఎన్నికలు దేశ రాజకీయాలను మార్చగలవు. ఇవి చారిత్రకమైనవి. ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఉండదు. దీంతో దిల్లీలోని కేంద్ర ప్రభుత్వం కూడా కూలిపోతుంది. అన్ని విషయాలకు బుల్డోజర్‌లను పంపే ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదు' అని అఖిలేష్ జోస్యం చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాను, దాని మిత్రపక్షాలను ఓడించి.. తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. రాష్ట్రంలోని మహాయుతి ప్రభుత్వం ఇక్కడి పరిశ్రమలను గుజరాత్‌కు తరలిస్తోందని ఆయన ఆరోపించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల ప్రకటించింది. రాష్ట్రంలో ఒకే దశలో నవంబర్ 20న పోలింగ్ జరగనుండగా నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ వెల్లడించింది. అయితే శివసేన, ఎన్సీపీ చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపీ ఏవో ప్రజలు తేల్చనున్నారు.

# అది చిరుత కాదు..అడవి పిల్లి

### మియాపూర్ చిరుత సంచారంపై వివరణ

హైదరాబాద్,అక్టోబర్ 19 : మియాపూర్‌లో చిరుత పులి సంచారం అంటూ జరిగిన ప్రచారంలో వాస్తవం లేదని తేలింది. స్థానిక మెట్రో స్టేషన్ వద్ద చిరుత సంచరిస్తోందని శుక్రవారం నుంచి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. ఇందుకు సంబంధించిన ఓ వీడియో కూడా వైరల్ అయింది. దీంతో శనివారం ఉదయం అటవీశాఖ అధికారులు మెట్రో స్టేషన్ సమీపంలోని నడిగడ్డ తండా వద్దకు చేరుకుని ఆ ప్రాంతమంతా పరిశీలించారు. పాదముద్రలు గుర్తించి... ఆ ప్రాంతంలో సంచరించింది అడవి పిల్లి అని నిర్ధరించారు. ఈ ప్రాంతంలో చిరుత ఆనవాళ్లు లేవని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని సూచించారు.

# అంబర్‌పేటలో వృద్ధ దంపతుల దారుణ హత్య

### ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

హైదరాబాద్,అక్టోబర్ 19 : అంబర్‌పేట సాయిబాబా నగర్ కాలనీలో వృద్ధ దంపతులు దారుణహత్యకు గురైన ఘటన కలకలం రేపింది. మూడంతస్తుల భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంటున్న వృద్ధ దంపతులు లింగారెడ్డి, ఊర్మిళాదేవిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. తలపై బాది, గొంతు కోసి కిరాతకంగా హతమార్చినట్టు పోలీసులు గుర్తించారు. దొంగతనానికి వచ్చిన దుండగులే దంపతులను హత్య చేసి ఉంటారని, మూడు రోజుల క్రితం ఘటన జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. క్లూస్ టీమ్ సాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు.

# కలకలం రేపుతున్న విమానాలకు బాంబు బెదరింపులు

### ఒక్కరోజే 20 విమానాలకు బెదిరింపులు

న్యూఢిల్లీ,అక్టోబర్ 19 : దేశంలో విమానాలకు వరుసగా బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం రేపుతోంది. తాజాగా శనివారం తెల్లవారుజాము నుంచి 20కి పైగా విమానాలకు బెదిరింపులు రావడం గమనార్హం. దీంతో అప్రమత్తమైన అధికారులు విమానాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు, పేలుడు పదార్థాలు లభించకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇండిగోకు చెందిన ఐదు, ఆకాశ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఐదు, విస్తారాకు చెందిన మూడు విమానాలతో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, స్పైస్‌జెట్, స్టార్ ఎయిర్, అలయన్స్ ఎయిర్ విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. దిల్లీ నుంచి లండన్ బయల్దేరిన విస్తారా విమానానికి బెదిరింపులు రావడంతో దాన్ని జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌కు దారిమళ్లించారు. ఇక, పారిస్-హాంకాంగ్, దిల్లీ-పారిస్ విస్తారా విమానాలకు కూడా ఈ తరహా బెదిరింపులు రాగా.. వాటిని అత్యవసరంగా దించేశారు. ముంబయి-ఇస్తాంబుల్, దిల్లీ-ఇస్తాంబుల్, జోధ్‌పుర్-దిల్లీ, హైదరాబాద్-చండీగఢ్, జెడ్డా-ముంబయి ఇండిగో విమానాలకు ఈ ఉదయం బెదిరింపులు వచ్చాయి. వీటిల్లో కొన్నింటిని అత్యవసరంగా ల్యాండ్ చేశారు. మరికొన్నింటి టేకాఫ్‌ను ఆపేసి క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. ఈ పరిణామాలపై ఇండిగో స్పందించింది. ప్రయాణికుల భద్రతే తమకు అత్యధిక ప్రాధాన్యం అని, దీనిపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. దుబాయ్ నుంచి జైపుర్‌కు వచ్చిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ (ఎటీ 196) విమానానికి బెదిరింపులు రావడంతో దాన్ని జైపుర్‌లో అత్యవసరంగా దించేశారు. బెంగళూరు నుంచి ముంబయికి వెళ్లేందుకు టేకాఫ్‌కు సిద్ధమైన ఆకాశ ఎయిర్‌లైన్స్ విమానానికి బాంబు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన అధికారులు ప్రయాణికులను విమానం నుంచి దింపి క్షుణ్ణంగా పరిశీలించారు. తర్వాత అది నకిలీ బెదిరింపుగా తేలింది. దీంతో పాటు ఈ సంస్థకు చెందిన మరో నాలుగు విమానాలకు కూడా బెదిరింపులు వచ్చాయి. గడిచిన వారం రోజుల్లో దాదాపు 70కి పైగా విమానాలకు ఇంటువంటి నకిలీ బాంబు బెదిరింపులు రావడం తీవ్ర ఆందోళన కలిగించే అంశం. ఈ వరుస బాంబు బెదిరింపులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ బెదిరింపులను నియంత్రించేందుకు కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా బాంబు బెదిరింపులకు పాల్పడే వ్యక్తులపై నిషేధం విధించే అవకాశం ఉందని పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఇటీవల తెలిపారు. అదేవిధంగా ఇప్పటికే ఉన్న నిబంధనల్లో మార్పులు చేయాల్సి ఉందన్నారు.

# వైద్యులారా ఆందోళన విడనాడండి

### పజలకు సేవ చేసేందుకు ముందుకు రండి

### మరోమారు చర్చలకు ఆహ్వానించిన సిఎం మమత



కోల్‌కతా,అక్టోబర్ 19 : కోల్‌కతాలో ఆందోళన చేస్తున్న జూనియర్ వైద్యులు దీక్షను వీడాలని బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోమారు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికీ నిరసన తెలిపే హక్కు ఉందని, అయితే.. వైద్యారోగ్య సేవలపై దాని ప్రభావం పడకూడదని ఆమె వ్యాఖ్యానించారు. వైద్యులు తమ ముందుకు తెచ్చిన డిమాండ్లను ఇప్పటికే నెరవేర్చామని, మిగతా వాటి కోసం 3-4 నెలల సమయం ఇవ్వాలని మమత వైద్యులను కోరారు. ఈ విషయంపై చర్చలకు రావాలని మరోసారి జూనియర్ వైద్యులకు పిలుపునిచ్చారు. పశ్చిమ బెంగాల్ లోని ఆర్‌జీ కర్ ప్రభుత్వ ఆసుపత్రి ఘటనలో న్యాయం చేకూర్చాలని, తమ డిమాండ్లు నెరవేర్చాలని జూనియర్ వైద్యులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష కొనసాగుతోంది. కాగా ఈ విషయంపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ జూనియర్ వైద్యులు దీక్షను వీడాలని విజ్ఞప్తి చేశారు. జూనియర్ డాక్టర్లు సోమవారం ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు రావాలని మమత మరోసారి ఆహ్వానించారు. ఆర్జీకర్ ఆసుపత్రి వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న జూనియర్ వైద్యుల వేదిక వద్దకు శనివారం చీఫ్ సెక్రటరీ మనోజ్ పంత్ వెళ్లారు. ఈ సమయంలో సీఎం వైద్యులతో ఫోన్‌లో మాట్లాడారు. వైద్యులు చేసిన పలు డిమాండ్లను నెరవేర్చడానికి విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనే విషయాలను ప్రభుత్వానికి వైద్యులు నిర్దేశిరచడం సరికాదని వ్యాఖ్యానించారు. వైద్యుల డిమాండ్లపై చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 9న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులు పెద్దఎత్తున నిరసనలు కొనసాగించారు. సీఎం మమతా బెనర్జీ తమ డిమాండ్లను నెరవేర్చేందుకు హామీ ఇవ్వడంతో.. 42 రోజుల పాటు కొనసాగిన నిరసనలు విరమించి గత నెల 21న పాక్షికంగా విధుల్లో చేరారు. అయితే ప్రభుత్వం నుంచి సానుకూల చర్యలు లేకపోవడంతో నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. దీక్షలో పాల్గొన్న పలువురు అనారోగ్యానికి గురవుతుండటంతో సీనియర్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం త్వరగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు

### హైకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాట్లు: డిజిపి

హైదరాబాద్,అక్టోబర్ 19 : గ్రూప్ -1 మెయిన్స్ కోసం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ డీజీపీ జితేందర్ వెల్లడించారు. పరీక్షకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టు ఆదేశాల ప్రకారమే పరీక్షలకు జరుగుతాయని, నిరసన పేరుతో రోడ్లపైకి వచ్చి ప్రజలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలపై అభ్యంతరాలుంటే సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని చెప్పారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయం ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంయమనం పాటించాలని కోరారు. సికింద్రాబాద్ ఘటనపైనా ఆందోళనలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో అక్టోబరు 21 నుంచి 31 వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు నిర్వహించనున్నట్లు డీజీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు సిబ్బందికి నివాళు లర్పిస్తామన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 20 అక్టోబర్ 2024





# న్యూజిలాండ్ లక్ష్యం 107

## సర్ఫరాజ్ భారీ శతకం
## పంత్ సెంచరీ మిస్
## భారత్ రెండో ఇన్నింగ్స్ 462

బెంగళూరు: మూడున్నర దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్ జట్టు భారత గడ్డపై టెస్టు విజయం అందుకునేలా కనిపిస్తోంది. ఆ జట్టు చివరి రోజు ఆదివారం 107 పరుగులు సాధిస్తే చాలు. అయితే అంతకుముందు భారత్‌కు అంతా సవ్యంగా సాగుతుందనుకున్న వేళ.. ఒక్కసారిగా బ్యాటర్ల తడబాటు. ఓ దశలో సర్ఫరాజ్ (195 బంతుల్లో 18 ఫోర్లు, 3 సిక్స్‌లతో 150) వీరోచిత శతకం, రిషభ్ పంత్ (105 బంతుల్లో 9 ఫోర్లు 5 సిక్స్‌లతో 99) అద్భుత పోరాటం ఫలితంగా జట్టు 408/3 స్కోరుతో పటిష్టంగా కనిపించింది. దీంతో మరో 150-200 పరుగులైనా జత చేస్తారని అంతా భావించారు. కానీ రెండో కొత్త బంతి అందుకున్న కివీస్ బౌలర్లు మ్యాచ్ గమనాన్నే మార్చేశారు. టపటపా వికెట్లు తీసేయడంతో 54 పరుగుల వ్యవధిలోనే భారత్ చివరి 7 వికెట్లను కోల్పోయింది. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో రోహిత్ సేన 462 రన్స్‌కు ఆలౌటైంది. మ్యాట్ హెన్రీ, ఓరోర్క్ మరోసారి చెలరేగి మూడేసి వికెట్లతో దెబ్బతీశారు. ఎజాజ్ పటేల్‌కు రెండు వికెట్లు దక్కాయి. 107 పరుగుల లక్ష్యం కోసం రెండో ఇన్నింగ్స్‌కు దిగిన కివీస్ నాలుగోరోజైన శనివారం ఆట ముగిసేసరికి కేవలం నాలుగు బంతులు ఆడి పరుగులేమీ చేయలేదు. వెలుతురులేమి కారణంగా మ్యాచ్‌ను ముందుగానే ముగించారు. ఆదివారం కూడా వరుణుడు ఆటంకపరిచే అవకాశం ఉంది. దీంతో టీమిండియా ఓటమి నుంచి తప్పించుకోవాలంటే రోజంతా వర్షం కురవాలి.. లేదంటే బౌలర్లు ఏమైనా అద్భుతం చేయాలి. ఇక.. కివీస్ ఇక్కడ చివరిసారిగా 1989లో టెస్టు గెలవడం గమనార్హం.

సర్ఫరాజ్-పంత్ అద్భుత పోరాటం: ఓవర్‌నైట్ స్కోరు 231/3తో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ తొలి సెషన్‌లో పూర్తి ఆధిపత్యం చూపింది. యువ బ్యాటర్లు సర్ఫరాజ్-పంత్ బౌలర్లపై ఎదురుదాడికి దిగారు. దాదాపు ప్రతీ ఓవర్‌లో బౌండరీతో చెలరేగారు. సర్ఫరాజ్ తన సహజశైలిలో ఆడేస్తూ చక్కటి ఫోర్‌తో తొలి సెంచరీ (110 బంతుల్లో)ని పూర్తి చేశాడు. అటు ఆరంభంలోనే రనౌట్ నుంచి తప్పించుకున్న పంత్ కుదురుకున్నాక బ్యాట్ ఝుళిపించాడు. సౌథీ ఓవర్‌లో 6,4 కొట్టిన పంత్.. ఎజాజ్ ఓవర్‌లో 6,6,4తో చెలరేగాడు. 54 బంతుల్లోనే పంత్ ఫిఫ్టీ పూర్తయ్యింది. అయితే ఉదయం 11కు వర్షం కురవడంతో మ్యాచ్‌కు రెండు గంటల అంతరాయం ఏర్పడింది. ఈ సమయంలోనే లంచ్ బ్రేక్‌ను ప్రకటించారు.

**కొత్త బంతితో బెంబేలు:**

రెండో సెషన్ ఆరంభంలోనూ సర్ఫరాజ్-పంత్ జోరును చూపారు. ఎడాపెడా బౌండరీలతో స్కోరును 80 ఓవర్లలో 400కి చేర్చారు. కానీ ఆ ఓవర్ తర్వాత కివీసకు కొత్త బంతి తీసుకునే అవకాశం రావడంతో భారత్‌కు కష్టాలు మొదలయ్యాయి. చక్కటి పేస్, బౌన్స్‌తో బ్యాటర్లను ఇబ్బందిపెట్టారు. దీంతో పరుగుల సంగతి ఏమో కానీ వికెట్లు కూడా కాపాడుకోలేకపోయారు. 150 పరుగులతో ఉన్న సర్ఫరాజ్‌ను ముందుగా సౌథీ అవుట్ చేయడంతో తడబాటు ఆరంభమైంది. దీంతో నాలుగో వికెట్‌కు 177 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే.. సెంచరీకి పరుగు దూరంలో పంత్‌ను ఓరోర్క్ బౌల్డ్ చేశాడు. బ్యాట్ ఎడ్జ్ తీసుకున్న బంతి నేరుగా వికెట్లను తాకింది. కుదురుకున్న ఇద్దరు బ్యాటర్లు పెవిలియన్ చేరడంతో భారత్ భారీ ఆధిక్యంపై ఆశలు వదులుకుంది. సెషన్ చివరి ఓవర్‌లో రాహుల్ (12)ను కూడా ఓరోర్క్ అవుట్ చేశాడు. ఇక ఆఖరి సెషన్ అయితే పది ఓవర్లలోనే ముగిసింది. హెన్రీ టెయిలెండర్లను టపటపా పెవిలియన్ చేర్చడంతో భారత్ స్వల్ప లక్ష్యాన్నే ప్రత్యర్థి ముందుంచగలిగింది.



**స్కోరుబోర్డు**

భారత్ తొలి ఇన్నింగ్స్: 46బీ

న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్: 402.

భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (స్టంప్డ్) బ్లండెల్ (బి) ఎజాజ్ 35బీ రోహిత్ (బి) ఎజాజ్ 52బీ కోహ్లీ (సి) బ్లండెల్ (బి) ఫిలిప్స్ 70బీ సర్ఫరాజ్ (సి) ఎజాజ్ (బి) సౌథీ 150బీ పంత్ (బి) ఓరోర్క్ 99బీ రాహుల్ (సి) బ్లండెల్ (బి) ఓరోర్క్ 12బీ జడేజా (సి) యంగ్ (బి) ఓరోర్క్ 5బీ అశ్విన్ (ఎల్బీ) హెన్రీ 15బీ కుల్దీప్ (నాటౌట్) 6బీ బుమ్రా (సి) బ్లండెల్ (బి) హెన్రీ 0బీ సిరాజ్ (సి) సౌథీ (బి) హెన్రీ 0బీ ఎక్స్‌ట్రాలు: 18బీ మొత్తం: 99.3 ఓవర్లలో 462 ఆలౌట్‌బీ వికెట్ల పతనం: 1-72, 2-95, 3-231, 4-408, 5-433, 6-438, 7-441, 8-458, 9-462, 10-462. బౌలింగ్: సౌథీ 15-2-53-1బీ హెన్రీ 24.3-3-102-3బీ ఓరోర్క్ 21-4-92-3బీ ఎజాజ్ పటేల్ 18-3-100-2బీ ఫిలిప్స్ 15-2-69-1బీ రచిన్ 6-0-30-0.

న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్: లాథమ్ (బ్యాటింగ్) 0బీ కాన్వే (బ్యాటింగ్) 0బీ మొత్తం: 0.4 ఓవర్లలో 0/0. బౌలింగ్: బుమ్రా 0.4-0-0-0.

## జీరో టు హీరో!

లావుగా ఉండడంతో ఎగతాళి.. దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించినా సెలెక్టర్ల నుంచి రాని పిలుపు. నిరాశ ఆవరించినా.. సర్ఫరాజ్ మాత్రం తన బ్యాటింగ్ విన్యాసాలతో సెలెక్టర్ల తలుపులు బాదుతూనే ఉన్నాడు. గిల్ ఫిట్‌నెస్ లేమితో.. తుది జట్టులో చాన్స్ దక్కించుకొన్న 26 ఏళ్ల సర్ఫరాజ్ తొలి ఇన్నింగ్స్‌లో జీరో అయ్యాడు. కానీ, రెండో ఇన్నింగ్స్‌లో ఆడిన తీరు అతడి ప్రతిభపై నెలకొన్న అనుమానాలను పటాపంచలు చేశాయి. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు బాధ్యతాయుతంగా ఆడాడు. కోహ్లీలాంటి సీనియర్లే ఆచితూచి ఆడుతున్న పరిస్థితుల్లో సర్ఫరాజ్ ప్రత్యర్థి బౌలర్లపై వ్యూహాత్మకంగా దాడి చేసి వారిని ఒత్తిడిలోకి నెట్టాడు. ఇక, పంత్‌తో కలసి బ్యాటింగ్ చేయాల్సి వచ్చినప్పుడు పరిణతి కనబర్చాడు. రిషభ్ కాలికి బంతి తగలడంతో అతడిని ఎక్కువగా పరుగులు తీయించలేదు. అంతేకాకుండా లెఫ్టామ్ స్పిన్నర్ వచ్చినప్పుడు పంత్‌కు ఎక్కువగా స్ట్రయిక్ ఇస్తూ.. తాను ఎక్కువగా పేసర్లను సమర్థంగా ఎదుర్కొన్నాడు. మొత్తంగా ఒక్క ఇన్నింగ్స్‌తో తాను ఎవరికీ బ్యాకప్ కాదనే విషయాన్ని చాటాలనే కసి మాత్రం అతడిలో కనిపించింది. ఇనేళ్ల కష్టానికి.. ఎదురుచూపులకు దక్కిన ఫలితమే.. సర్ఫరాజ్ భావోద్వేగ సంబరాలు!




## నేడు న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య ఫైనల్

### ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టించనున్న ఇరు జట్లు

మహిళల టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఆదివారం న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు తొలిసారి ప్రపంచకప్ గెలిచి చరిత్ర సృష్టిస్తుంది. వెస్టిండీస్‌ను ఓడించి న్యూజిలాండ్ 14 ఏళ్ల తర్వాత ఫైనల్‌లో అడుగు పెట్టగా, దక్షిణాఫ్రికా వరుసగా రెండోసారి ప్రపంచకప్ ఫైనల్ కు చేరుకుంది. సెమీ-ఫైనల్లో న్యూజిలాండ్ వెస్టిండీస్‌ను ఓడించగా, దక్షిణాఫ్రికా డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. ఇప్పటి వరకు రెండు జట్లూ అటు పురుషులు, ఇటు మహిళలు ప్రపంచ కప్ ను గెలవలేకపోయాయి. ఇందులో గెలిచిన జట్టు తొలిసారిగా టీ20 ట్రోఫీని సొంతం చేసుకుంటుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ దుబాయ్ వేదికగా ఆదివారం రాత్రి 7:30 గంటలకు జరగనుంది. ఈ మహిళల %ు%20 ప్రపంచ కప్ %ఖాూజు%లో అక్టోబర్ 3న ప్రారంభమైంది. ఇందులో మొత్తం 10 జట్లు పాల్గొన్నాయి. ఈ క్రమంలో 2009 తర్వాత తొలిసారి ఆస్ట్రేలియా లేకుండా ప్రపంచకప్ ఫైనల్ ఆడనుంది. ఆస్ట్రేలియా జట్టు ఈ ట్రోఫీని అత్యధికంగా 6 సార్లు గెలిచింది. ఇకపోతే ప్రస్తుత టోర్నమెంట్‌లో న్యూజిలాండ్ జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. టి20 ప్రపంచ కప్‌లోకి ప్రవేశించడానికి ముందు, ఈ జట్టు 2024 సంవత్సరంలో ఆడిన 13 %ు%20 మ్యాచ్‌లలో ఒక మ్యాచ్‌లో మాత్రమే గెలిచింది. దీని తర్వాత, ప్రపంచకప్‌లో వారి ప్రదర్శన చూసి అభిమానులు కూడా ఆశ్చర్యపోయారు. ఇప్పుడు ఈ టీమ్ టైటిల్‌కు ఒక్క అడుగు దూరంలో నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి చరిత్ర సువర్ణ పుటల్లో పేరు నమోదు చేసుకునేందుకు సోఫీ డివైన్ జట్టుకు సువర్ణావకాశం దక్కింది. ఇక దక్షిణాఫ్రికా విషయానికి వస్తే.. వారిని 'చోకర్స్' అంటారు. ఎందుకంటే ఈ జట్టు పెద్ద మ్యాచ్‌లలో ఓడిపోతుంది. ఈ ట్యాగ్ పురుషుల, మహిళల జట్టులకు సరిగ్గా సరిపోతుంది. దక్షిణాఫ్రికా పురుషుల జట్టు ఇటీవల భారత్‌తో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్‌లో ఓడిపోయింది. అయితే, టైటిల్ గెలవడం ద్వారా ఈ అపోహను బద్దలు కొట్టే గోల్డెన్ ఛాన్స్ ఇప్పుడు మహిళల జట్టుకు దక్కింది.

## 'ఆర్సీబీకి వచ్చేయ్ రోహిత్ భాయ్'




బెంగళూరు వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత్ ధీటుగా సమాధానం ఇస్తోంది. 356 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన రోహిత్ సేన.. నాలుగో రోజు లంచ్ బ్రేక్ సమయానికి 344/3 స్కోరు చేసింది. సర్ఫరాజ్ ఖాన్ (125), రిషబ్ పంత్ (53) క్రీజులో ఉన్నారు. భారత్ ఇంకా 12 పరుగులు వెనుకంజలో ఉంది. లంచ్ బ్రేక్‌కు ముందు వర్షం రావడంతో చాలా సమయం ఆట నిలిచిపోగా.. వర్షం తగ్గిన అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మైదానంలోకి వెళ్లి పిచ్‌ను పరిశీలించాడు. తిరిగి డగౌట్‌కు వస్తుండగా.. స్టాండ్స్‌లోని ఫాన్స్ 'రోహిత్.. రోహిత్' అంటూ అరిచారు. వారికి హిట్‌మ్యాన్ హాయ్ చెప్పాడు. 'ఐపీఎల్ 2025లో ఏ టీమ్‌కు ఆడుతావ్ భాయ్' అని ఓ అభిమాని ప్రశ్నించగా.. 'నీకు ఏ టీమ్ కావాలి' అని రోహిత్ సరదాగా అడిగాడు. అందుకు ఆ ఫ్యాన్ బదులిస్తూ.. 'ఆర్సీబీకి వచ్చేయ్ భాయ్, లవ్ యూ భాయ్' అని అన్నాడు. ఇంతలో రోహిత్ అక్కడినుంచి వెళ్ళిపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఐపీఎల్ 2024లో హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా నియమించడంతో.. రోహిత్ శర్మ సహా అభిమానులకు మింగుడుపడలేదు. ఐపీఎల్ సమయంలోనే హార్దిక్, రోహిత్ మధ్య విభేదాలు ఉన్నాయని వార్తలు మొదలయ్యాయి. ఇప్పుడు రోహిత్ మెగా వేలంలోకి అడుగుపెట్టే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. వేలంలో రోహిత్‌ను కొనుగోలు చేయాలని బెంగళూరును ఇటీవల మాజీ భారత బ్యాటర్ మహ్మద్ కైఫ్ కోరారు. పంజాబ్ కింగ్స్ సహ యజమాని ప్రీతి జింతా కూడా రోహిత్ కోసం భారీగా ఖర్చు చేస్తా అని చెప్పిన విషయం తెలిసిందే. అయితే తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ముంబై రిటైన్ లిస్టులో హిట్‌మ్యాన్ ఉన్నాడని తెలుస్తోంది. మరికొన్ని రోజుల్లో దీనిపై స్పష్టత రానుంది.




## బీసీసీఐకి పీసీబీ మరో ఆఫర్!

వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 జరగనుంది. ఐసీసీకి పీసీబీ పంపిన షెడ్యూల్ ప్రకారం.. టోర్నీ తొలి మ్యాచ్ ఫిబ్రవరి 19న, ఫైనల్ మ్యాచ్ మార్చి 9న జరగనుంది. లాహోర్, రావల్పిండి, కరాచీలను వేదికలుగా ఎంపిక చేశారు. ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన అధికారిక షెడ్యూల్‌ను ఇంకా ప్రకటించాల్సి ఉంది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా పాకిస్తాన్‌కు టీమిండియా వెళ్లేది లేదంటూ కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. తాము పాకిస్తాన్‌కు రామని, హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీని నిర్వహించాలని ఐసీసీని బీసీసీఐ కోరింది. దాంతో భారత్ ఆడే మ్యాచ్‌లతో పాటు.. టీమిండియా సెమీస్, ఫైనల్‌కు చేరుకుంటే వేదికలు కూడా మారిపోతాయని సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఆ వార్తలను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఇటీవల కొట్టిపడేసింది. అలాంటి ఆలోచన తాము చేయడం లేదంటూ వెల్లడించింది. తాజాగా మరో ఆఫర్‌తో బీసీసీఐకి ముందుకు పీసీబీ వచ్చింది. ఓ స్పోర్ట్స్ ఛానెల్ కథనం ప్రకారం.. భద్రతా కారణాల వల్ల పాకిస్తాన్‌లో భారత జట్టు ఉండటానికి ఇష్టపడకపోతే, ప్రతి మ్యాచ్ ఆడిన తర్వాత తిరిగి భారత్‌కు టీమ్ వెళ్లొచ్చని బీసీసీఐకి పీసీబీ ఓ లేఖ రాసిందట. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ అనంతరం న్యూఢిల్లీ లేదా చండీగఢ్‌కు తిరిగి వెళ్లేలా ఏర్పాట్లను చేస్తామని ప్రతిపాదించిందట. భారత జట్టు న్యూ ఢిల్లీ లేదా మొహాలీలో క్యాంప్‌ను ఏర్పాటు చేసుకోవచ్చని, మ్యాచ్‌ల కోసం లాహోర్‌కు వెళ్లేందుకు చార్టర్డ్ ఫ్లైట్‌లను ఏర్పాటు చేస్తామని తెలిపిందట. ఇటీవల భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పాకిస్తాన్ పర్యటన వెళ్లగా.. ఛాంపియన్స్ ట్రోఫీ అంశం పలుమార్లు ప్రస్తావనకు వచ్చిందని పేర్కొంది........

CINEMA

ఆదివారం 20 అక్టోబర్ 2024


ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News



## కాస్ట్ కౌచింగ్ అంతా దుష్ప్రచారమే


తెలుగు పరిశ్రమపై అనన్య నాగళ్ల అచ్చ తెలుగమ్మాయి హీరోయిన్ అనన్య నాగళ్ల త్వరలో పొట్టేల్ అనే రూరల్ పిరియాడిక్ డ్రామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. దీపావళికి ఈ మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా ఈ చిత్ర యూనిట్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా  కాస్టింగ్ కౌచ్ పై షాకింగ్ ప్రశ్నలు వేయగా నటి అనన్య కూడా అదే రేంజ్‌లో జవాబు ఇచ్చి ఔరా అనిపించింది. తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలోకి రావాలంటే భయపడతారు.. అవకాశాలు ఇవ్వాలంటే కమిట్మెంట్ అడుగుతారని టాక్ ఉంది కదా మీకు  ఇలాంటి అనుభవం ఎదురైందా అని ఓ మహిళా విలేకరి అనన్య కు ప్రశ్న వేసింది. దానికి ఆమె మీరు తెలుసుకోకుండా వంద శాతం ఉంటుందని ఎలా అడుగుతున్నారని జవాబిచ్చింది. మీరు చేసే అగ్రిమెంట్ట్‌లో కూడా ఉంటుందట కదా, మా ఫ్రెండ్సే చెప్పారు అని మరో క్వశ్చన్ వేయగా ఈ వందశాతం తప్ప అని ఆనన్య సమాధానమిచ్చింది. అవకాశం రావడం కంటే ముందే కమిట్మెంట్ అనేది టాలీవుడ్‌లో లేదని, ఎక్కడైనా పాజిటివ్, నెగెటివ్ అనేది సమానంగా ఉంటాయని మీరు ఎక్స్ పీరియన్స్ చేయకుండా అలా ఎలా అడుగుతున్నారంటూ అనన్య ఆన్సర్ ఇచ్చింది. అంతేగాక నటిగా నేను చెబుతున్నా క్యాస్టింగ్ కౌచ్ పరిస్థితులైతే ఇండస్ట్రీలో లేవని తెలిపారు. నేను ఆ ఫీల్డ్ లోనే ఉన్నా. మీరు అనుకున్నది ఇక్కడ లేదని అనన్య గట్టిగా బదులిచ్చింది. అక్కడ అనన్య సమాధానాలు విన్న చాలామంది అనన్య ధైర్యాన్ని, బయ పడకుంగా చెప్పిన విధానాన్ని చాలామంది మెచ్చుకోవడమే కాక చప్పట్లతో ప్రశంసించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.





## స్త్రీ 3 ఆగమనం షురూ..

'స్త్రీ' బాగా ఆడింది. నిర్మాతలకు డబ్బులు, పనిచేసిన వారికి పేరు తెచ్చిపెట్టింది. మొదట్లో ఈ సినిమాకు సీక్వెల్ చేయాలన్న ఆలోచన లేదు. ఆ ఊహ కూడా ఎవరికీ రాలేదు. ఓరోజు దర్శకుడు అమర్ కౌశిక్ 'స్త్రీ 2' కథ చెప్పాడు. కాసేపు షాక్‌లో ఉ ండిపోయా. తను ఇంత కొత్తగా ఎలా ఆలోచించాడా?! అనిపించింది. అయితే.. ఇంతటి సక్సెస్ మాత్రం ఊహించలేదు. అసలు ఓ హారర్ కామెడీ సినిమాకు 900కోట్లు రావడమేంటి? బాలీవుడ్‌లో ఎవరికీ మింగుడు పడని విజయం ఇది.' అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది బాలీవుడ్ భామ శ్రద్ధాకపూర్. ఇంకా ఆమె మట్లాడుతూ ' 'స్త్రీ 2' విజ యం మా టీమ్ అందరికీ సొంతం. స్క్రిప్ట్ బావుంటే కాస్టింగ్‌ను కూడా ప్రేక్షకులకు పట్టించుకోరని 'స్త్రీ 2' రుజువు చేసింది. మూడో పార్ట్‌లో ఎంటైర్టైన్మెంట్ ఇంతకు మించి ఉంటుంది. పనులు కూడా మొదలయ్యాయి. చాలా డెవలప్‌మెంట్లు జరిగాయి కూడా.' అంటూ 'స్త్రీ 3'కు సంబంధించిన అప్‌డేట్‌ని ఆడియన్స్‌కి అందించింది శ్రద్ధాకపూర్.



## కిల్లర్ లుక్‌తో మతులు చెడగొడుతోంది!

హిందీ టెలివిజన్ పరిశ్రమలో పాపులరైన మౌని రాయ్ %-%నాగిన్%-%, నాగిన్ సీక్వెల్‌లో అద్భుత నటనతో అభిమానులకు కనెక్టయింది. టీవీ పరిశ్రమలో అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణులలో ఒకరిగా పాపులరైంది. అక్షయ్ సరసన గోల్డ్ అనే సినిమాతో వెండితెర ఆరంగేట్రం చేసింది. అటుపై వరుసగా పలు క్రేజీ ప్రాజెక్టుల్లో నటించింది. బ్రహ్మాస్త్ర సినిమాతో మౌని రాయ్ ప్రతిభ ఇటు సౌత్ కి కూడా పరిచయమైంది.  ఇక తనదైన నటన, ఫ్యాషన్ సెన్స్ తో సినీప్రముఖుల దృష్టిని విశేషంగా ఆకర్షించింది. ఇక మౌని బోల్డ్ స్టైల్ ఎంపికలతో తన అభిమానులను నిరంతరం ఆశ్చర్యపరుస్తుంది. గత సంవత్సరం మౌని అయాన్ ముఖర్జీ చిత్రం %-%బ్రహ్మాస్త్ర%-%లో కనిపించింది. ఇటీవల జుబిన్ నౌటియాల్‌తో కలిసి %-%డోటరా%-% అనే మ్యూజిక్ వీడియోలో కూడా కనిపించింది. మౌని రాయ్ వెబ్ సిరీస్ సుల్తాన్ ఆఫ్ ఢిల్లీలో కూడా కనిపించింది. చివరిగా ఇమ్రాన్ హష్మీ నటించిన షోటైమ్‌లో కనిపించింది. మరోవైపు మౌనికి సోషల్ మీడియాల్లో లక్షలాదిగా అభిమానులు ఉన్నారు. తనదైన అద్భుత రూపం ప్రతిభతో మెస్మరైజ్ చేసే ఈ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లు అంతర్జాలాన్ని షేక్ చేస్తున్నాయి. తాజాగా మౌని షేర్ చేసిన ఫోటోషూట్ మరోసారి ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. డూడూడూ అంటూ రైమింగ్ చేస్తున్న ఈ బ్యూటీ తన డ్యాన్స్ ప్రణాళిక గురించి మాట్లాడింది. ఇక మౌని షేర్ చేసిన ఫోటోషూట్ లో పొట్టి మిడ్డీపై సూట్ ధరించి మతులు చెడగొట్టింది. ఇది అరుదైన కలయిక. మిడీపై బ్లేజర్ తో నిజంగా మౌని స్టన్నర్ గా నిలుస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. మౌని కిల్లర్ లుక్ గురించి ఎంత చెప్పినా తక్కువే అంటూ ఈ ఫోటోలను వైరల్ చేస్తున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986